RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 269, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 03 - జనవరి - 2026 , వెల రూ.5/-

## అమరావతి నిర్మాణ పనుల్లో మరో కీలక అడుగు..

●పంపింగ్ స్టేషన్-2 పనులకు టెండర్ల ఖరారు!




●ఉండవల్లి వద్ద పంపింగ్ స్టేషన్-2 నిర్మాణం

●మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా కు నిర్మాణ పనుల అప్పగింత

## బతికి గెలవాలి.... కన్నవారే పిల్లలకు విషమిచ్చి చంపడంపై సజ్జనార్ స్పందన




●క్షణికావేశంలో నూరేళ్ల జీవితాన్ని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్న సజ్జనార్

●గోరుముద్దలు తినిపించాల్సిన చేతులే విషం కలిపాయని ఆవేదన

## "చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది"

' భారత్‌కు ఏంచేయాలో, ఏం చేయకూడదో చెప్పే హక్కు ఎవరికీ లేదు




దేశాన్ని ఎలా రక్షించుకోవాలో ఇండియాకు చాలా క్లియర్‌గా తెలుసు'

పాకిస్థాన్ లాంటి చెడ్డ పొరుగుదేశంతో భారత్ సరిహద్దు




## ఒక కూతురిగా రక్తం ఉడుకుతోంది

●కేసీఆర్, హరీశ్ రావులపై కవిత సంచలన వ్యాఖ్యలు

●కేసీఆర్ సభకు రాకపోవడం సరికాదన్న కవిత

●హరీశ్ పైనా విమర్శలు చేసిన కవిత

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడిన కవిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "సభకు కేసీఆర్ రావడం తప్పనిసరి. మిగతా.. 2లో

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం



అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ మిగతా.. 2లో

# మూసీ ప్రాంతంలో ప్రతిపక్ష నేతలు ఉంటారా?

- ★ రూపురేఖలు మార్చే బృహత్ ప్రణాళిక ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి
- ★ మూసీ పునరుజ్జీవనానికి ప్రభుత్వ కార్యాచరణ.. మార్చి 31 డెడ్‌లైన్
- ★ ప్రాజెక్టుకు ఏడీబీ రూ.4 వేల కోట్ల రుణం.. గోదావరి జలాల తరలింపు
- ★ గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- ★ బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తైన గాంధీ విగ్రహం ఏర్పాటుకు ప్రణాళిక
- ★ హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం




హైదరాబాద్: హైదరాబాద్ మహానగర అభివృద్ధిలో అత్యంత కీలకమైన మూసీ నది పునరుజ్జీవనంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మార్చి 31వ తేదీలోగా ప్రాజెక్టు అంచనాలు పూర్తి చేసి, టెండర్లు పిలవడం ద్వారా అభివృద్ధి పనులను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై జోక్యం చేసుకున్న సీఎం, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ విస్తృత లక్ష్యాలను, ప్రణాళికలను సభ్యులకు వివరించారు. ఈ బృహత్ ప్రాజెక్టు కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు మిగతా.. 2లో

# సంస్కరణల పథంలో అభివృద్ధి రథం

ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు.



అమరావతి: గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఙూ ఐవజూబ్ఎ జవీ ౣఖుఋఅ ఋుశ్రీఋఅ) వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మిగతా.. 2లో



## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు

అమరావతి: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత మిగతా.. 2లో

## ఏపీకి రాహుల్ గాంధీ, ప్రియాంక, సోనియా గాంధీ..?

పథకం పేరు మార్పును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. కాంగ్రెస్ నిరసన సభ అనంతపురం జిల్లాలోని సింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఫిబ్రవరి 2న జరగనుంది



ఢిల్లీ: సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించనున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న కేంద్రం ఇటీవలి నిర్ణయంతో ఈ పర్యటన ముడిపడి ఉంది. ఈ పథకం పేరు మార్పును కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది మహాత్మా గాంధీ గుర్తింపును తొలగిస్తుందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఈ మార్పు కేవలం కొత్త పేరు పెట్టడం మాత్రమే కాదని, గ్రామీణ పేదల కోసం ఉద్దేశించిన ఒక చారిత్రాత్మక సంక్షేమ పథకం నుండి గాంధీ విలువలను తుడిచిపెట్టే మిగతా.. 2లో

## నేడు కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి పవన్ కల్యాణ్




అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రేపు కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి వెళ్లనున్నారు. అక్కడ సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) కొండగట్టు ఆలయానికి నిధులు మంజూరు చేసింది. రూ.35.19 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపం నిర్మించనున్నారు. శంకుస్థాపన అనంతరం జనసేన కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. తెలంగాణకు చెందిన జనసేన రాష్ట్ర నాయకులు, శ్రేణులతో సమావేశం అవుతారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితోనూ పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్ట్‌లో ఈ సమావేశాలు ఏర్పాటు చేశారు.

## తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టారు

భారాస స్వార్థంతోనే 'పాలమూరు'కు నీటి కేటాయింపుల్లో నష్టం

రాయలసీమ ఎత్తిపోతల కోసం 'పీఆర్ఎల్ఐ' సామర్థ్యం కుదించారు: ఉత్తమ్

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్



హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013లో జూరాల జలాశయం నుంచి నీటిని తీసుకునేలా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు (పీఆర్ఎల్ఐ)ను తెలంగాణ ఆవిర్భావం అనంతరం భారాస నాయకులు శ్రీశైలానికి మార్చారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. పాత ప్రాజెక్టు కింద ట్రైబ్యునల్‌లో నీటి కేటాయింపులు సులువుగా జరిగేవని, భారాస స్వార్థంతో కొత్త ప్రాజెక్టుగా మార్చడం వల్ల కీలకమైన నీటి కేటాయింపుల్లో నష్టం కలగగా... మిగతా.. 2లో




## జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదు.. మంత్రి నారాయణ ఫైర్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


# మూసీ ప్రాంతంలో ప్రతిపక్ష నేతలు ఉంటారా?

మొదటి పేజీ తరువాయి

సూత్రప్రాయంగా అంగీకరించిందని, కేంద్రం నుంచి కూడా అవసరమైన అనుమతులు లభించాయని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టులో భాగంగా గోదావరి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, అందులో 15 టీఎంసీలను నగర తాగునీటి అవసరాలకు, మిగిలిన 5 టీఎంసీలతో మూసీలో నిరంతరం శుద్ధమైన నీరు ప్రవహించేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టులో భాగంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పొడవున ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు సీఎం చెప్పారు. దీంతో పాటు, బాపూ ఘాట్ వద్ద మూసా-ఈసా నదుల సంగమ ప్రదేశంలో 'ఏ' ఆకారంలో 'గాంధీ సరోవర్' అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా వెల్లడించారు. మూసీ నది కాలుష్యం వల్ల పరివాహక ప్రాంతాల్లో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఒకప్పుడు నిజాం హయాంలో మూసీ తీరంలో గొప్ప అభివృద్ధి జరిగిందని, 1908 వరదల తర్వాత ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు మూసీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద పురాతన శివాలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, మూసీ తీరంలో గురుద్వారా, మసీదు, చర్చి వంటివి నిర్మించి మతసామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ప్రస్తుతం కన్సల్టెన్సీల ద్వారా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నామని, అది పూర్తయిన వెంటనే శాసనసభలో సభ్యుల ముందు ఉంచి, వారి సలహాలు తీసుకుని ముందుకు వెళ్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన నివాసాలు కల్పిస్తామని, హైదరాబాద్‌ను పర్యావరణ హిత నగరంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఒక కూతురిగా రక్తం ఉడుకుతోంది

మొదటి పేజీ తరువాయి

ఆయన రాకపోతే బీఆర్ఎస్ పార్టీకే నష్టం జరుగుతుంది. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలి. సభకు రాకుండా ఫామ్ హౌస్ లో కూర్చుని సభ గురించి మాట్లాడటం సమయాన్ని వృథా చేసుకోవడమే. ఒక కూతురిగా నా రక్తం ఉడుకుతోంది" అని కవిత చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్ ను ఉరి తీయాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ... కేసీఆర్ ను ఒకసారి ఉరి తీయాలంటే రేవంత్ రెడ్డిని 10 సార్లు ఉరితీయాలని అన్నారు. సొంత జిల్లా మహబూబ్ నగర్ కు రేవంత్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారని ప్రశ్నించారు. ఇదే సమయంలో హరీశ్ రావుపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే అన్నీ హరీశ్ చూసుకోవడం సరికాదని... కేసీఆర్ సభకు రావాలని వ్యాఖ్యానించారు.

# ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

మొదటి పేజీ తరువాయి

కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు. గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

# చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు. షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు. "గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్ గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

# తిరుమలలో భక్తుల కోసం టీటీడీ సరికొత్త ఆలోచన

తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో వైకుంఠ ద్వార దర్శనాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గోవిందనామ స్మరణతో తిరుమల గిరులు మార్మోగుతున్నాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు కేవలం మూడు రోజుల్లోనే దాదాపు 33 వేల వాహనాలు తిరుమలకు చేరుకోగా, సుమారు 1,77,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హుండీ ఆదాయం కూడా రికార్డు స్థాయిలో నమోదైంది. డిసెంబర్ 30న రూ. 2.25 కోట్లు రాగా, 31న ఏకంగా రూ. 4.79 కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే భక్తుల దాహార్తిని తీర్చేందుకు టీటీడీ ఓ వినూత్న ఆలోచనను అమలు చేసింది. ఎండలో అలసిపోయే భక్తులకు తక్షణమే నీరు అందించేలా శ్రీవారి సేవకులు వీపుకు వాటర్ క్యాన్లను (వీశీఎఱశ్రీవ జూవతీ ఱఱంజూవఅంఱఅస్త్ర) తగిలించుకుని గ్లాసులతో నీటిని అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని బయటకు వచ్చే భక్తులకు ఈ సేవ ఎంతో ఊరటనిస్తోంది. ఈ కొత్త విధానంపై భక్తుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ప్రస్తుతం టోకెన్లు లేని భక్తులను కూడా సర్వదర్శనానికి అనుమతిస్తున్నారు. ఆక్టోపస్ భవనం, నారాయణగిరి ఉద్యానవనం మీదుగా క్యూలైన్లను క్రమబద్ధీకరించి, వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 ద్వారా భక్తులను లోపలికి పంపిస్తున్నారు. ఇదిలా ఉండగా... చెన్నైకి చెందిన పొన్నయ నాగేశ్వరన్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. దీనికి సంబంధించిన డీడీని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆయన అందజేశారు.

డిసెంబర్ 30న రూ. 2.25 కోట్లు రాగా, 31న ఏకంగా రూ. 4.79 కోట్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే భక్తుల దాహార్తిని తీర్చేందుకు టీటీడీ ఓ వినూత్న ఆలోచనను అమలు చేసింది. ఎండలో అలసిపోయే భక్తులకు తక్షణమే నీరు అందించేలా శ్రీవారి సేవకులు వీపుకు వాటర్ క్యాన్లను (వీశీఎఱశ్రీవ జూవతీ ఱఱంజూవఅంఱఅస్త్ర) తగిలించుకుని గ్లాసులతో నీటిని అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం చేసుకుని బయటకు వచ్చే భక్తులకు ఈ సేవ ఎంతో ఊరటనిస్తోంది. ఈ కొత్త విధానంపై భక్తుల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. ప్రస్తుతం టోకెన్లు లేని భక్తులను కూడా సర్వదర్శనానికి అనుమతిస్తున్నారు. ఆక్టోపస్ భవనం, నారాయణగిరి ఉద్యానవనం మీదుగా క్యూలైన్లను క్రమబద్ధీకరించి, వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 ద్వారా భక్తులను లోపలికి పంపిస్తున్నారు. ఇదిలా ఉండగా... చెన్నైకి చెందిన పొన్నయ నాగేశ్వరన్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. దీనికి సంబంధించిన డీడీని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు ఆయన అందజేశారు.

# ఏపీకి రాహుల్ గాంధీ, ప్రియాంక, సోనియా గాంధీ..?

మొదటి పేజీ తరువాయి

ప్రయత్నమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. కాంగ్రెస్ నిరసన సభ అనంతపురం జిల్లాలోని సింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఫిబ్రవరి 2న జరగనుంది. ఈ ప్రదేశానికి బలమైన ప్రతీకాత్మక ప్రాముఖ్యత ఉంది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో, 2006 ఫిబ్రవరి 2న ఇదే గ్రామంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ చేతుల మీదుగా ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబడింది. గత రెండు దశాబ్దాలుగా ఈ పథకం కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించిందని కాంగ్రెస్ నాయకులు హైలైట్ చేస్తున్నారు. అదే తేదీని, అదే వేదికను ఎంచుకోవడం ద్వారా, కేంద్రం నిర్ణయానికి వ్యతిరేకంగా ఒక బలమైన సందేశాన్ని పంపాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇంకా ఈ పథకం యొక్క మూలాలను ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ కోరుకుంటోంది. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకత్వం తమ భవిష్యత్ వ్యూహాలను, నిరసన ప్రణాళికలను కూడా వివరించే అవకాశం ఉంది.

# "చెడగొడితే రిప్లై ఇలానే ఉంటుంది"

తమిళనాడు: భారత్-పాక్ వివాదంలో అమెరికా-చైనా జోక్యం అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్‌కు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పే స్థాయి ఎవరికి లేదని పరోక్షంగా హెచ్చరించారు. పాకిస్థాన్ లాంటి చెడ్డ పొరుగుదేశంతో భారత్ సరిహద్దు పంచుకోవాల్సి రావడం నిజంగా బాధాకరమన్నారు. ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇండియా ఎయిర్‌ఫోర్స్ కెపాసిటీ ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. పాక్ టెర్రరిస్టులను వారి సొంత దేశంలో భారత్ మట్టి కరిపించింది. అంతే కాకుండా ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమేనని దాయాది దేశాన్ని హెచ్చరించింది. ఆ తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో కాల్పులు విరమణ జరిగింది. ఇంతవరకూ బాగానే ఉన్నా ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు తలనొప్పిగా మారింది. ఈ యుద్ధం తాను చెబితేనే ఆగిందని, పన్నులు పెంచుతానని హెచ్చరించడంతో ఇరు దేశాలు యుద్ధాన్ని ఆపాయని క్రెడిట్ కొట్టే ప్రయత్నం చేశారు. భారత్ ఈ విషయంపై ఎన్నిసార్లు వివరణ ఇచ్చినా ట్రంప్ తన తీరు మార్చుకోవడం లేదు. ఇది చాలదన్నట్లు ఇటీవల డ్రాగన్ కంట్రీ సైతం ఇదే తంతు ఎత్తుకుంది. ఇండియా పాక్ యుద్ధాన్ని తామే నివారించామని ఇటీవల ఆదేశ విదేశాంగ శాఖ మంత్రి ప్రగల్భాలు పలికారు. ఈ సందర్భంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. " భారత్‌కు ఏంచేయాలో, ఏం చేయకూడదో చెప్పే హక్కు ఎవరికీ లేదు తమ దేశాన్ని ఎలా రక్షించుకోవాలో ఇండియాకు చాలా క్లియర్‌గా తెలుసు' అంటూ పరోక్షంగా ఈ రెండు దేశాలకు కౌంటరిచ్చారు.

అనంతరం పాకిస్థాన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ " ప్రతిఒక్కరికీ చుట్టుప్రక్కల వారు ఉంటారు. అలాగే భారత్‌కు ఉన్నారు. అయితే వారు చెడ్డవారు. మన సరిహద్దుకు పశ్చిమ దిక్కునున్న దేశం దిక్కు చూస్తే వారు తరచుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఉంటారు. మన ప్రజలను టెర్రరిజం నుంచి కాపాడుకోవాల్సిన హక్కు దేశానికి ఉంది. ప్రస్తుతం అదే చేస్తున్నాం" అని జైశంకర్ అన్నారు. అదేవిధంగా ఆయన సింధూనది జలాల ఒప్పందం అంశంపై మాట్లాడుతూ. "చాలా సంవత్సరాల క్రితం సింధూనది జలాల ఒప్పందం చేసుకున్నాము. కానీ దశాబ్దాలుగా మనకు సత్సంబంధాలు లేవు. మంచి సంబంధాలు లేనప్పుడు దాని ఫలితాలు అదే విధంగా ఉంటాయి. దయచేసి మీరు మాకు నీరు ఇవ్వండి మేము మాత్రం ఉగ్రవాదులని మీదేశానికి పంపుతాము అంటే ఏలా కుదురుతుంది" అని జైశంకర్ ప్రశ్నించారు. గతేడాది ఏప్రిల్‌లో పహల్గామ్ ఉగ్రదాడిలో 26మంది టూరిస్టులు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 100కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# ఆర్థిక సంక్షోభం... ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్

అమెరికా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు. శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు. దేశంలో ధరలు పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

# జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదు.. మంత్రి నారాయణ ఫైర్

అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి నారాయణ. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెళ్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. రెండు నెలల తర్వాత మళ్లీ ఈ గ్రామాలకు వస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# సంస్కరణల పథంలో అభివృద్ధి రథం:పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రజలకు ఆమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టారు

మొదటి పేజీ తరువాయి

పాత ప్రాజెక్టు కింద ట్రైబ్యునల్‌లో నీటి కేటాయింపులు సులువుగా జరిగేవని, భారాస స్వార్థంతో కొత్త ప్రాజెక్టుగా మార్చడం వల్ల కీలకమైన నీటి కేటాయింపుల్లో నష్టం కలగగా... ఇతర అభ్యంతరాలు తలెత్తాయని ఆక్షేపించారు. నాడు ఏపీ సీఎం జగన్‌తో కేసీఆర్ అలయ్ బలయ్ చేసుకుని రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు సహకరించారని, పీఆర్ఎల్ఐ సామర్థ్యాన్ని రోజుకు ఒక టీఎంసీకి కుదించారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో గురువారం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. "పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల్లో 90 శాతం పూర్తి చేసినట్లు భారాస నేతలు అబద్ధాలు చెబుతున్నారు. 2015 జూన్ 10న రూ.35 వేల కోట్లకు జీవో ఇచ్చి పదేళ్లలో రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. నదీ జలాల్లో రాష్ట్ర హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 763 టీఎంసీలు కేటాయించాల్సిందే. ఎనిమిది నెలల్లో బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ విచారణ పూర్తయి తీర్పు వచ్చే అవకాశం ఉంది. అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టంలోని సెక్షన్-3 ప్రకారం రాష్ట్ర వాదనలకు బలం చేకూరుతుంది. ఏపీ సీఎం చంద్రబాబుకు మాజీ సీఎం జగన్ తాజాగా రాసిన లేఖే తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సమర్థ వాదనలకు నిదర్శనం. నదీ జలాలపై భారాస చేస్తున్న ఆరోపణలన్నీ అర్థరహితం. పాలమూరు ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో రూ.7 వేల కోట్లు ఖర్చు చేసింది" అని మంత్రి పేర్కొన్నారు.

## 100 మిలియన్ డాలర్ల టెస్లా షేర్లను

# విరాళంగా ఇచ్చిన ఎలాన్ మస్క్

ఢిల్లీ: టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ ఏడాది ముగింపు పన్ను ప్రణాళికలో భాగంగా సుమారు 2,10,000 టెస్లా షేర్లను విరాళంగా ఇచ్చారు. వీటి విలువ దాదాపు 100 మిలియన్ డాలర్లు (రూ. 900 కోట్లు) ఉంటుందని ఎస్ఈసీ ఫైలింగ్‌లో వెల్లడైంది. అయితే ఈ విరాళం ఏ సంస్థలకు ఇచ్చారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 619 బిలియన్ డాలర్ల ఆస్తి ఉన్న మస్క్, ఈ విరాళాన్ని తన భవిష్యత్తు వ్యూహంలో భాగంగానే ఇచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. టెస్లాలో తనకున్న వాటా సరిపోదని మస్క్ కొంతకాలంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ విభాగాల్లో టెస్లాను ముందుకు తీసుకెళ్లాలంటే తనకు కనీసం 25 శాతం ఓటింగ్ నియంత్రణ ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సరైన నియంత్రణ లేని పక్షంలో తనను సీఈవో పదవి నుంచి తొలగించే ప్రమాదం ఉందని, ఆ స్థితిలో రోబోటిక్స్ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఇష్టం లేదని అక్టోబర్‌లో ఆయన పేర్కొన్నారు. నవంబర్‌లో టెస్లా వాటాదారులు మస్క్ కోసం ఒక కొత్త వేతన ఒప్పందాన్ని ఆమోదించారు. దీని విలువ సుమారు ట్రిలియన్ డాలర్ల వరకు ఉండే అవకాశం ఉంది. వచ్చే దశాబ్ద కాలంలో కంపెనీ నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటే, మస్క్ వాటా ప్రస్తుత 13 శాతం నుంచి దాదాపు 29 శాతానికి పెరుగుతుంది. ఇది ఆయన కోరుకుంటున్న 25 శాతం కంటే ఎక్కువే కావడం గమనార్హం. మరోవైపు ఈ వారం టెస్లా వార్షిక విక్రయాల గణాంకాలు వెలువడనున్నాయి. చైనా, ఐరోపా వంటి కీలక మార్కెట్లలో విక్రయాలు తగ్గుముఖం పట్టడంతో, వరుసగా రెండో ఏడాది కూడా అమ్మకాలలో క్షీణత నమోదయ్యే అవకాశం ఉందని కంపెనీ స్వయంగా అంచనా వేసింది. అయినప్పటికీ, రోబోటాక్సీలు, అటానమస్ డ్రైవింగ్ రంగంలో మస్క్ విజన్ పై ఉన్న నమ్మకంతో టెస్లా షేర్ ధరలు రికార్డు స్థాయిలోనే కొనసాగుతున్నాయి.

# నీరు కాదు విషాన్ని పంచారు.. ఇండౌర్‌లో మరణాలపై రాహుల్ ఆందోళన

ఢిల్లీ: కలుషిత నీరు తాగి మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ నగరంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ ఘటనపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి ప్రభుత్వం నీరు కాకుండా.. విషాన్ని పంపిణీ చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోందని రాహుల్ విమర్శించారు. కలుషిత నీరు తాగడం వల్ల చాలా మంది ఇళ్లలో విషాదం నెలకొందని.. పేదలు నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. దీనికి తోడు అధికార భాజపా నేతలు నిర్లక్ష్యపు ప్రకటనలు చేయడాన్ని తప్పుబట్టారు. బాధిత కుటుంబాలకు ఓదార్పు ఇవ్వకుండా.. అహంకారంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 'మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటి గురించి గతంలో ప్రజలు పదే పదే ఫిర్యాదు చేసినా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు? తాగే నీటిలో మురుగునీరు ఎలా కలిసింది? వెంటనే నీటి సరఫరా ఎందుకు ఆపలేదు? బాధ్యులైన అధికారులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?' అని రాహుల్ ప్రశ్నించారు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు అని అన్నారు. ఈ హక్కును కాలరాసిన భాజపా ప్రభుత్వమే దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. దుష్పరిపాలనకు మధ్యప్రదేశ్ కేంద్రంగా మారిందని విమర్శించారు. మొన్నటి వరకు దగ్గు మందు కారణంగా, ఆ తర్వాత ప్రభుత్వాస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పుడు కలుషిత నీరు కారణంగా మృతి చెందుతున్నారన్నారు. ఇలా ఎప్పుడు పేదలు మరణించినా.. మోదీజీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శించారు. ఇక, ఓ మరుగుదొడ్డి వద్ద మంచినీటి పైపులైన్ లీకేజీ వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తాజాగా తెలిపారు. ఈ కలుషిత నీరు తాగి ఇప్పటివరకు 10 మంది మృతి చెందారని ఇండౌర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ వెల్లడించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్‌డీవో

# నిర్ణయాత్మక పాత్ర: రాజ్‌నాథ్

దిల్లీ: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తయారుచేసిన ఆయుధ వ్యవస్థలు ఆపరేషన్ సిందూర్‌లో నిర్ణయాత్మక పాత్ర పోషించాయని.. దేశ రక్షణ పట్ల సంస్థ నిబద్ధతకు, సాంకేతిక సత్తాకు అవి నిదర్శనంగా నిలిచాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. రానున్న దశాబ్దంలో కీలక సంస్థలకు సుదర్శన చక్ర పేరిట గగనతల రక్షణ ఛత్రాన్ని ఏర్పాటుచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రకటించారు. సుదర్శన చక్ర సృష్టిలో డీఆర్‌డీవో కీలక పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్ తెలిపారు. డీఆర్‌డీవో 68వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన దిల్లీలో సంస్థ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. డీఆర్‌డీవో మన సాయుధ బలగాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూరుస్తూ స్వదేశీ రక్షణ పాటవాన్ని ఇనుమడింపజేస్తోందని కొనియాడారు. ప్రైవేటు రంగ పరిశ్రమలు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలతో కలసి డీఆర్‌డీవో పకడ్బందీ స్వదేశీ రక్షణోత్పత్తి వ్యవస్థను నిర్మించిందని వివరించారు. డీప్ టెక్, మలితరం సాంకేతికతలలో దూసుకుపోవడానికి సమాయత్తమైందని తెలిపారు.

రూ.1.82 లక్షల కోట్ల మూలధన కాంట్రాక్టులపై రక్షణ శాఖ సంతకాలు

దిల్లీ: సాయుధ బలగాల ఆధునికీకరణ కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇప్పటివరకూ రక్షణ మంత్రిత్వ శాఖ రూ.1.82 లక్షల కోట్ల విలువైన మూలధన కాంట్రాక్టులపై సంతకాలు చేసిందని కేంద్ర ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. 2025 జనవరి నుంచి డిసెంబరు చివరి వరకూ రూ.3.84 లక్షల కోట్ల విలువైన క్యాపిటల్ అక్విజిషన్ ప్రతిపాదనలకు రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపిందని కూడా పేర్కొంది. రక్షణ రంగంలో దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా సాయుధ దళాల పోరాట సన్నద్ధతను హెచ్చించేందుకు ఇవి దోహదపతాయని వివరించింది.

## అమరావతి నిర్మాణ పనుల్లో

# మరో కీలక అడుగు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో భారీ వర్షాలు కురిసినప్పుడు, నీరు నిల్వలు ఏర్పడకుండా ఉండేందుకు చేపడుతున్న వరద నియంత్రణ చర్యల్లో భాగంగా, ఉండవల్లి గ్రామం వద్ద 'పంపింగ్ స్టేషన్2' నిర్మాణానికి టెండర్లను ప్రభుత్వం ఖరారు చేసింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ూణజూ) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టును జోన్8 పరిధిలో నిర్మించనున్నారు. ఈ పంపింగ్ స్టేషన్ ద్వారా వరదల సమయంలో సుమారు 8,400 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలోకి పంపించేలా డిజైన్ చేశారు. వర్షాకాలంలో రాజధాని ప్రాంతంలో నీటి ముంపు ఏర్పడకుండా ముందస్తు రక్షణ కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ పనులకు సంబంధించిన టెండర్లలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా ) సంస్థ ఎల్-1 బిడ్‌గా నిలవడంతో, ఆ సంస్థకే ప్రాజెక్టు బాధ్యతలను అప్పగిస్తూ ADCL నిర్ణయం తీసుకుంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా ఆమోదం తెలిపింది. మొత్తం రూ.443.76 కోట్ల అంచనా వ్యయంతో ఈ పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. ప్రాజెక్టులో భాగంగా కేవలం నిర్మాణమే కాకుండా, సర్వే, డిజైన్, అలాగే నిర్మాణం పూర్తయిన తర్వాత 15 ఏళ్ల పాటు నిర్వహణ, ఆపరేషన్ బాధ్యతలు కూడా MEIL సంస్థే చూసుకోనుంది. దీని వల్ల దీర్ఘకాలికంగా వరద నియంత్రణ వ్యవస్థ సక్రమంగా పనిచేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

## బతికి గెలవాలి కన్నవారే పిల్లలకు

# విషమిచ్చి చంపడంపై సజ్జనార్ స్పందన

హైదరాబాద్: బతికి గెలవాలని, పారిపోయి ఓడిపోవద్దని హైదరాబాద్ సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా సూచించారు. పిల్లలను పెంచలేక కన్నవారే వారికి విషమిచ్చి చంపిన ఘటనలకు సంబంధించిన రెండు వార్తా క్లిప్పింగ్‌లను ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. క్షణికావేశంలో నూరేళ్ల జీవితాన్ని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. "దయచేసి ఆలోచించండి" అని విజ్ఞప్తి చేశారు. "నూతన సంవత్సర వెలుగులు చూడాల్సిన కళ్లు శాశ్వతంగా మూసుకుపోయాయి. గోరుముద్దలు తినిపించాల్సిన చేతులే విషం కలిపాయి. గుండెలకు హత్తుకోవాల్సిన వారే ఊపిరి తీశారు. అమృతం లాంటి ప్రేమను పంచాల్సిన తల్లిదండ్రులే ఇలా మారితే ఆ పసిప్రాణాలు ఎవరికి చెప్పుకోగలవు నాన్న ఇచ్చిన పాలలో విషం ఉందని ఆ చిన్నారులకు ఏం తెలుసు? అమ్మ కొంగు ఉరితాడవుతుందని ఆ అమాయకులకు ఏం ఎరుక కష్టాలు సునామీలా వచ్చినా సరే ఎదురీదాలే తప్ప, ఇలా పసిమొగ్గలను చిదిమేయడం పిరికితనం, పాపం, క్షమించరాని నేరం" అని ఆయన పేర్కొన్నారు. చనిపోవడానికి ఉన్న ధైర్యం బ్రతకడానికి, పోరాడటానికి ఎందుకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, అది మీపై ఆధారపడ్డ వారికి తీరని ద్రోహమవుతుందని పేర్కొన్నారు. నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్త మృతితో పిల్లల్ని పోషించలేక వారికి విషమిచ్చి, తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో కుమార్తె మృతి చెందగా, కుమారుడి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఘటనలో నంద్యాల జిల్లాలో తన ముగ్గురు పిల్లలకు ఓ తండ్రి విషమిచ్చి చంపి తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలను పంచుకుంటూ ఆయన ట్వీట్ చేశారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించుకున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు వెల్లడించారు. అదే సమయంలో స్పీకర్ తీరును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. శాసనసభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం గన్ పార్కు వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్ రావు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఏసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సభను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతుల మయం చేశారని ఆయన దుయ్యబట్టారు. ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా తమకు అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరితే, ముఖ్యమంత్రిని విమర్శించవద్దని ఆయన చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రధానమంత్రిని రాహుల్ గాంధీ విమర్శించడం లేదా? మరి ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడం ఏం ప్రజాస్వామ్యమని నిలదీశారు. అసెంబ్లీని గాంధీ భవన్, సీఎల్పీ సమావేశంలా రేవంత్ రెడ్డి మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. తాము ప్రశ్నిస్తే అడ్డగోలుగా చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎదుటి వారి మీద బాడీ షేమింగ్ చేస్తున్నారని, వీధి రౌడీలా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై పదేపదే చావు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి అని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులకు మైకు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాంటప్పుడు అక్కడ కూర్చున్నా ఎలాంటి లాభం లేదని వాకౌట్ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి మీద మాట్లాడితే మైక్ కట్ చేస్తానని స్పీకర్ ఆన్ రికార్డు చెప్పారని పేర్కొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పిఏసిఎస్) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్, ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సొసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడు తుందని తెలిపారు.

## ఫిబ్రవరి 15 లోపు కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**- అసిస్టెంట్ లేబర్ కమీషనర్ పోట్ల కృష్ణవేణి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫిబ్రవరి 15 లోపు కార్మికుల పిల్లలు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం అసిస్టెంట్ లేబర్ కమీషనర్ పోట్ల కృష?వేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు 2024-25 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత పొందిన అర్హత మేరకు మెరిట్ ప్రకారం ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. 10వ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణత సాధిస్తే వెయ్యి రూపాయలు, పాలిటెక్నిక్ 1500, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ, నర్సింగ్, హార్టికల్చర్, బీసీఏ, ఎంసీఏ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, బిబిఏ, ఎంబిఏ, డిప్లమా ఇన్ ల్యాబ్ టేక్నిషియన్, పీజీ డిప్లొమా ఇన్ ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తీర?త సాధించిన వారికి 2000 రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన కార్మికులు వారి పిల్లలచే ఉపకార వేతనాల కోసం ఫిబ్రవరి 15 లోగా దరఖాస్తులు సమర్పిస్తే మార్కుల శాతం ఆధారంగా మే డే నాటికి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో ఉపకార వేతనం జమ చేయడం జరుగుతుందని అసిస్టెంట్ లేబర్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూజివీడు కోర్టులో న్యాయవాదులకు టీటీడీ డైరీల పంపిణీ



నేటి శుభోదయ నూజివీడు: నూజివీడు పట్టణంలో గల కోర్టు ఆవరణములో న్యాయవాది పరిషత్, 15 వ అదనపు జిల్లా కోర్టు విభాగం, కృష్ణా జిల్లా పరిషత్ ల ఆధ్వర్యంలో నూజివీడు న్యాయవాదులకుశుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం డైరీలను పంపిణీ చేశారు. జిల్లా న్యాయవాది పరిషద్ అధ్యక్షులు వై హరిబాబు, మాజీ అధ్యక్షులు వైయస్ దొరై లు మాట్లాడుతూ సంప్రదాయ బద్ధంగా ప్రచురించే తిరుమల తిరుపతి దేవస్థానం డైరీలను ఏటా ఇలా అందించగలగడం బాధ్యతగా స్వీకరించామన్నారు. అన్ని వివరాలతో ప్రచురితమైన డైరీలు దైనందిన జీవితంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. నూజివీడు పరిధి అధ్యక్షులు రామినేని రామకృష్ణ, ముఖ్య కార్యదర్శి చింత తేజ చంద్, కోశాధికారి కరుణాకర్ రావు, ఈసీ మెంబర్ బి రామకృష్ణ, ఫణి రాజా శేఖర్, బి శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## బ్రహ్మ నాయుడు స్కూల్ విద్యార్థినికి 50 వేల రూపాయలు బహుకరించిన గౌరవ శాసనసభ్యులు జూలకంటి.బ్రహ్మానంద రెడ్డి



నేటి శుభోదయ 2జనవరి కారంపూడి : స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 2025 మార్చి పదవ తరగతి ఫలితాలలో స్కూల్ టాపర్ గా నిలిచిన కోనేటి కావ్య శ్రీ 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించింది. నిరుపేద కుటుంబం నుంచి ఎంతో కష్టపడి 590 మార్కులు సాధించి మన పాఠశాలకు, మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన కోనేటి కావ్యశ్రీ కి మన మాచర్ల శాసనసభ్యులు గౌరవనీయులు జూలకంటి. బ్రహ్మానంద రెడ్డి గారు తన ప్రతిభను గుర్తించి ఈరోజు మాచర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 50 వేల రూపాయలు కావ్య శ్రీ వారి అమ్మగారికి అందించినట్లు స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి గారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకున్న వారికి ప్రభుత్వపరంగా గాను, మన శాసనసభ్యులు వారి నుండి బహుమతి పొందడం గొప్ప గౌరవం. ఎమ్మెల్యే గారు కావ్య శ్రీ కి 50 వేల రూపాయలు ఇవ్వడం పట్ల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాలునాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గి తహాశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన

**డి.వరకుమార్ కు అభినందనలు,**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన**

**దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్**



నేటి శుభోదయ 2 జనవరి పల్నాడు జిల్లా దుర్గి : ఇటీవల దుర్గి తహాశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.వరకుమార్ ను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గిలోని తహాశీల్దార్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు,నూతన సంవత్సర శుభాకాంక్షలు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట్రింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ తెలిపారు. అనంతరం దుర్గి మండలంలోని పలు భూ సమస్యలను, ఇండ్ల స్థలాల సమస్యలను ,ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని,ప్రతి నెల చివరిరోజున పౌరహక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని తహాశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం సక్రమంగా జరిగేలా చూస్తానని ఆయన తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు ఉన్నారు.

# బోధన కన్నా ఇతర పనులే ఎక్కువ

**విద్యాశాఖ సమీక్షలు, పలు రకాల శిక్షణా కార్యక్రమాలు**

**ప్రభుత్వ టీచర్లకు ఏటా కొత్త బాధ్యతలు**

**తగ్గుతున్న టీచింగ్ సమయం**

**అకడమిక్ క్యాలెండర్ సిలబస్ పూర్తి చేయలే కతున్న టీచర్లు**

**ఇటీవల పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడి**

**బోధనేతర పనుల భారం తగ్గించాలంటున్న ఉపాధ్యాయ సంఘాలు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ప్రభుత్వ స్కూళ్లలో పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యా యులు బోధనేతర పనులు చేస్తూ విద్యార్థులకు వెచ్చిం చాల్సిన సమయాన్ని కోల్పోతున్నారు. ఒకప్పుడు పాఠాలు చెప్పడంలో బిజీబిజీగా ఉండే గురువులు నేడు యాప్, ఆన్లైన్ పనులతో కుస్తీ పడుతున్నారు. ఫలితంగా విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. టీచర్లపై బోధనేతర పనుల భారం రోజురోజుకూ పెరు గుతోందని, దీనిపై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు పలు కార్యక్రమాల్లో బాహాటంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వాట్సాప్ ఓపెన్ చేస్తే స్కూల్ డైరెక్టర్ స్థాయి నుంచి జిల్లా విద్యాశాఖ అధికా రుల నుంచి ఆన్లైన్ పనులకు సంబంధించి ఆదేశాలు రావడం, వాటికి సంబంధించి రిప్లైలు ఇవ్వడం తమ దినచర్యలో ఒక భాగంగా మారిందని చెబుతున్నారు. రాష్ట్రంలో మొత్తం దాదాపుగా 26 వేల ప్రభుత్వ పాఠశా లలున్నాయి. అందులో లక్షా ఇరవై వేల మంది ఉపాధ్యా యులు పని చేస్తున్నారు. విద్యాశాఖ నిర్వహించే వరుస సమీక్షా సమావేశాలతో సతమతమవుతున్నారు. విద్యాశాఖ ఏటా కొత్త బాధ్యతలను అప్పగిస్తుండటంతో, తరగతి గదిలో పాఠాలు చెప్పే సమయం గణనీయంగా తగ్గిపోతోందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వేలు, ఎన్నికల సమయంలో విధులు, గణాంకాల సేకరణ మొదలగు బోధనేతర పనులు బోధనపై ప్రభావం చూపుతున్నాయని ఇటీవల పాఠశాల విద్యాశాఖ నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది.

### శిక్షణలతో గడిచిపోతున్న కాలం

రాష్ట్రంలో పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్న సీఎం ఆదేశాలను అనుసరించి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాల్సిన టీచర్లు అదనపు పనులకు సమయాన్ని కేటాయిస్తున్నారు. విద్యాశాఖ పలురకాల యాప్లను ప్రవేశపెట్టడం కూడా ఉపాధ్యాయులకు మింగుడుపడడం లేదు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పలు శిక్షణలు, వర్క్ షాప్ల పేరుతో ఉపాధ్యాయు లను స్కూల్స్ దూరం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. డిజిటల్ బోధన, కొత్త విద్యా విధానంపై అవగాహన వంటి అంశాలపై నిర్వహిస్తున్న వరుస కార్య క్రమలతో టైం వేస్ట్ అవుతోంది. దీనికి తోడు విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్వహించే నిరంతర సమీక్షలు, వీడి యో కానారేన్స వల్ల టీచర్లు బోధనపై కంటే రిపోర్టులు సిద్ధం చేయడంపైనే ఎక్కువ దృష్టి పెట్టాల్సి వస్తోంది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరి స్థితులు భిన్నంగా ఉన్నాయి. మధ్యాహ్న భోజన పర్యవేక్షణ, విద్యార్థుల హాజరును వివిధ యాప్ లలో నమోదు చేయడం, జనాభా గణన, ఇతర సర్వేల వంటి బోధనేతర పనులతో పాఠాలు పూర్తికావడం లేదు.

### నెలలో పలు కార్యక్రమాలు

జూన్ నెలలో బడిబాట కార్యక్రమాలు, ర్యాలీలు, సమావేశాలు, అలాగే జూలైలో విత్తనాల సేకరణ, హరితహారం, పాఠశాలల్లో మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలు తీయడం, స్వఛ్ భారత్, నేషనల్ గ్రీన్ పకార్ప్స్ ఇక ఆగస్టు నెలలో తల్లిదండ్రుల సమావేశాలు, వివిధ పథకాలకు సంబంధించిన వ్యాసరచన, చిత్రలేఖన మండల, జిల్లా స్థాయి పోటీలతో పాటు ఉపా ధ్యాయులకు వివిధ అంశాలపై శిక్షణలు, సెప్టెంబర్ నెలలో కళా ఉత్సవాలు, సైన్స్ సెమినార్లతో పాటు ఇన్స్పైర్ మనాక్ నామినేషన్లు, రిజిస్ట్రేషన్లు, ఎకో క్లబ్స్, పాఠశాల స్థాయిలో గ్రూపుల ఏర్పాటు బాధ్యత తదితర పనుల్లో టీచర్లు నిమగ్నమై ఉంటున్నారు.

### భారం తగ్గిస్తే బెటర్

ఉపాధ్యాయులపై పెరుగుతున్న పనిభారాన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి, టీచర్ల ప్రధాన బాధ్యత బోధన, కానీ ప్రస్తుతం వారిని క్లర్కులుగా మారుస్తున్నారు, బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పలు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి బోధనేతర పనులకు ప్రత్యేక సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులను కేవలం విద్యాబోధనకే పరిమితం చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరణ

**యు టి ఎఫ్ కార్యక్రమాలు అభినందనీయం.**

**నాణ్యమైన విద్యతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం.**

**యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు.**



ఏన్కూర్ , నేటి శుభోదయం:: ప్రాథమిక, ఉన్నత విద్యను బలోపేతం చేయటంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని



ఏన్కూర్ మండల విద్యాశాఖాధికారి యన్.వి.యన్.ఏ.వాసవీ దేవి అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం విద్యావరుల కేంద్రంలో 2026 సంవత్సరానికి సంబంధించిన టిఎస్ యూటిఎఫ్ డైరీలు,వాల్ క్యాలెండర్లను ఆమె ఆవిష్కరించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని సూచించారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీఎస్ యుటిఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే కార్యక్రమంలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ .....పిఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే మంజూరు చేయాలని,ఈ- కుబేర్లో వున్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2026 లో ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు.పాఠశాల విద్యాశాఖలో పర్యవేక్షణ లోపం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్స్,పీఈటి పోస్టులు అప్గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు స్థాపించి నేటికీ 13 సంవత్సరాలు గడుస్తున్న ఒక్క పోస్టు కూడానేటికీ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, తాత్కాలిక ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయటం వల్ల గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు వెంటనే మంజూరుచేసి పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని కోరారు. యుఆర్ఎస్, కెజీబీవీ ఉపాధ్యాయుల సమ్మె కాలానికి వేతనాలు మంజూరు చేయాలని, సీఆర్టీల జీతాలు నెల నెల మంజూరు చేయాలని,కాంట్రాక్ట్ టీచర్ల సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.రామ్ చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్. పుల్లయ్య,ఉపాధ్యక్షులు కే.శ్రీదేవి, జే.పుల్లయ్య, కోశాధికారి నరసింహారావు,హెచ్ఎం బి.లక్ష్మి,సీనియర్ నాయకులు రాఘవరావు, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు,బి.సింగ్యా, శ్యామ్ కుమార్, హాతీరాం, సూర్య ప్రకాష్,శ్రీరామ్,రవి కిరణ్, నిర్మలా, రమణమ్మ,హుస్సేన్, చంద్రిక,సుహాసిని,లత,నాగమణి శ్యామల, ఉషశ్రీ, వెంకటరమణమ్మ, సౌందర్య,రవి, హర్యానాయక్, జె.నాగేశ్వరరావు, ఎం.చంద్రరావు, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బీసీ-ఏ లోకి మార్చాలని రవి ముదిరాజ్ డిమాండ్**

నేటి శుభోదయ ప్రతినిధి హైదరాబాద్: హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హెచ్ఏఎల్ హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.

### ముదిరాజ్‌లను బీసీ-ఏ లోకి మార్చాలి:

క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు రవి ముదిరాజ్ ముఖ్య డిమాండ్‌ను వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా, ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ - డీ నుంచి బీసీ - ఏ కేటగిరీలోకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సామాజిక అభివృద్ధిపై దృష్టి:

ఈ సందరరేగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ... ముదిరాజ్ సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక బృహత్తర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.



రాష్ట్రంలో ప్రబలుతున్న నిరుద్యోగ సమస్య, పేదరికం, నిరక్షరాస్యతను రూపుమాపడానికి హెచ్ఏఎల్ ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక మార్పు కోసం సంఘం సభ్యులు నిబద్ధతతో పని చేయాలని కోరారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ, సమావేశ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, కోశాధికారి తలారి సత్యనారాయణ, ఉమా మహేష్, సభ్యులు రోహిణి, చంద్రశేఖర్, బాల్‌రాజ్, సుదర్శన్, అమృత, శ్రీకాంత్, ప్రశాంత్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్, హిమబిందు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెంగపు పుట్టినరోజు వేడుకలు





నేటి శుభోదయ పెనుమలూరు: పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు గారి పుట్టినరోజు వేడుకలు ఈరోజు పోరంకి పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు బోడే ప్రసాద్ గారు వారి కుమారుడు బోడే వెంకట్ గారీ ఆధ్వర్యంలో శాలువా కప్పి, పుష్ప గుచ్చం ఇచ్చి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బోడే ప్రసాద్ మాట్లాడుతూ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్త స్థాయి నుండి నియోజవర్గ బీసీ అధ్యక్షుడు స్థాయికి ఎదిగాడని, పార్టీకి అంకితభావంతో పనిచేసే వ్యక్తిని,నియోజక వర్గంలో జరిగే ప్రతీ కార్యక్రమంలో పాల్గొని తన వంతు కృషి పార్టీకి కష్టపడి చేస్తాడని, మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ రాష్ట్ర గౌడ వెలోరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మరియు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెలోరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పితా గోపీచంద్ మరియు రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి మరియు ఏఎంసీ చైర్మన్ అనే ధనయ్య ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్ కొండ ప్రవీణ్ పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద్ మరియు తుమ్మలపల్లి హరికృష? బొర్రా వెంకట్ ఈడే అంజిబాబు కొనతం సుబ్రహ్మణ్యం యార్లగడ్డ సుచిత్ర దండమూడి సాయి శ్వేత దోనేపూడి రమాదేవి మేడసాని రత్నకుమారి దోనేపూడి రవికిరణ్ తుమ్మల రామ్ కుమార్ చిటురు నాగేశ్వరరావు షేక్ సలీం హిందువుగా రాంబాబు మధు నాగరాజు ఆకునూరు సుబ్బారావు సిరిగిరి మధు అంగిరేకుల మురళి జన్ను నాగరాజు తాడిశెట్టి ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## న్యూ లక్ష్మీపురం వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఘన సన్మానం



ముదిగొండ మండలం డిసెంబర్ 2 నేటి శుభోదయ: ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యులుగా గెలుపొందిన విజేతలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం, బీఎస్పీ మరియు కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులుగా బరిలోకి దిగి విజయం సాధించిన 2వ వార్డు సభ్యురాలు పఠాన్ రేష్మ, 4వ వార్డు సభ్యురాలు బట్టు లక్ష్మీ, 8వ వార్డు సభ్యుడు పల్లెపొంగు రాజశేఖర్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు విజేతలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. వార్డు సభ్యులుగా ఎన్నికైన వీరు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పార్టీ నాయకులు కోరారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు రాజకీయాలకు అతీతంగా వార్డుల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం చేయాలి





వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ 12 వ వార్డు నందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను కాంగ్రెస్ నాయకులు అందించారు.ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మిట్టపల్లి శ్రీనివాసరావు వీరంశెట్టి సీతారాములు , రంగా జనార్ధన్,ముళ్ళపాటిసీతారాములువైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో నూతన సంవత్సర సందర్భంగా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాలను ప్రజలకు బహుమతిగా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు అనంతరం రానన్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో 20 వార్డులను 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ కి కి విజయాన్ని అందించాలని సందర్భంగా ప్రజల ఉద్దేశించి తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇందిరమ్మ ఇల్లు బస్సు ఉచిత ప్రయాణం ఉచిత కరెంటు అటువంటి కార్యక్రమాలను వివరించాలని కార్యకర్తలకు సూచించారుఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, యన్నం నాగేందర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేచర్ల మల్లీశ్వరి, నాళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, తోటకూర గోపి, రేచర్ల వెంకటేష్, రేచర్ల విశ్వనాధం,షేక్ బాబు జానీ, సన్నీ యాదవ్,తదితరులు పాల్గొన్నారు....





## ఎమ్మెల్యే కృషితోనే విప్పలమడక గ్రామాభివృద్ధి

### భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

### విప్పలమడక సర్పంచ్ హెమీమా చక్రపాణి



వైరా నేటి శుభోదయ: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషితోనే విప్పలమడక గ్రామ అభివృద్ధిసాధ్యమవుతుందని ఆ గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి అన్నారు. విప్పలమడక గ్రామంలోని 1వ వార్డులో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు శుక్రవారం గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో ఇప్పటికే ఎస్సీ కాలనీలో కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, ఉప సర్పంచ్ బూర్గు లుర్ధమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశిమాల సామేలు, బూర్గు నందిని, నాయకులు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, దేవభక్తిని సాంబయ్య, వీరపనేని తిరుపతయ్య, దేవభక్తిని అర్జున్ రావు, బూర్గు రత్తయ్య, కొపెల అన్నపూర?రావు, బూర్గు యోహాన్, ముత్తమాల జోత్స్న, రుద్రాక్షల రాంబాబు, గరిడేపల్లి సత్యనారాయణ, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును కలిసిన బానోత్ మంజుల మదన్ లాల్



వైరా నేటి శుభోదయ: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాదులో ఆయన నివాసంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ సతీమణి మంజుల మదన్లాల్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగిచాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిలారు కిరణ్, కారుకొండ బోస్, తన్నీరు జ్యోతి, పల్లెపు రాము, కిలారు విజయమ్మ, లింగారావు కృష్ణ, గోవిందు చందు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిచేస్తుంది

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని చిన్ని
- సిద్ధాంతంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభించిన.....ఎమ్మెల్యే రాము,విజయవాడ ఎంపీ కేసీనేని చిన్ని
- ప్రజల డబ్బుతో ముద్రించిన పాస్ పుస్తకాలపై.... జగన్ ఫోటోలకు పబ్లిసిటీ చేశారు
- నియోజకవర్గంలో 25వేల మందికి... రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలు అందిస్తున్నాం



చిన్ని రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు.



గుడివాడ, జనవరి 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): చేతకాని పాలనతో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వం తప్పులతో ముద్రించిన పాస్ పుస్తకాల స్థానంలో.... రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు.గుడివాడ మండలం సిద్ధాంతం గ్రామంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి యజమాన్యపు హక్కు మరియు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత పాలకులు వ్యవస్థలను ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసన్నారు. ప్రజల ఆస్తులపై మహాత్మా గాంధీ మాదిరిగా జగన్ ఆయన ఫోటోలను ముద్రించుకొని, ప్రజాధనంతో పబ్లిసిటీ చేసుకున్నారని మండిపడ్డారు. ఆస్తి మాది అనే భావన కలిగేలా యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులు ఎంతో ఆనందంగా తీసుకుంటున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే 25వేల పాసు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, నేటి నుండి ఈ నెల 9వ వరకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే రాము చెప్పారు. రైతాంగం ఆనందపడేలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, లింగం ప్రసాద్, గొర్రపత్తి సుబ్బారావు, ఎంఆర్ఓ కిరణ్ కుమార్, గ్రామ నాయకులు ఇస్త్రా శ్రీనివాసరావు, వీరవరపు ఏసుబాబు, అడుసుమిల్లి గోపాలకృష్ణ, అడుసుమిల్లి లక్ష్మణరావు, సురేష్, కోరుమిల్లి స్వామి, మదిరి సుబ్బారావు, కటారి రాంబాబు, ఇస్త్రా కృష్ణమూర్తి, బాజీ, కోటిలింగం, పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం

### ప్రమాదాలను నివారిద్దాం

### హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి

### వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: సమాజంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ. వరప్రసాద్ పేర్కొన్నారు.37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వైరా రవాణా శాఖ కార్యాలయంలో వచ్చిన వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్టు ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అనంతరం దివ్య చక్ర వాహనాలపై. కార్లలో వివిధ వాహనాలలో వెళ్తున్న డ్రైవర్లకు అధికారులు క్షేమంగా వెళ్లాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులను, బాధ్యతలను గుర్తుంచుకోని జాగ్రత్తగా నడపాలన్నారు. మానవ తప్పిదాలు వల్లే అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని యువత రోడ్డు భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదే విధంగా వాహనదారులకు సీటు బెల్టు పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి, లైసెన్స్ హెూల్డర్స్ కు జాతీయ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధికారులు వైరా వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎనోర్స్మెంట్ ఖమ్మం,), ఎల్. రాజశేఖర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కె స్పార్టకస్,(ట్రైని )కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెూంగార్డు ఆలీ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి,వీరేందర్, వైరా యూనిట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు యూరియా కూపన్స్



వైరా నేటి శుభోదయ: వైరా మండలంలో పుణ్యపురం పూసలపాడు గొల్లెన్న పహాడ్ ,లక్ష్మిపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి గారు వైరా మండల తహసీల్దార్ సిహెచ్ సురేష్ గారు ఎంపీడీఓ బి సక్రియ మరియు వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుప్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షించారు.ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1628 యూరియా బాగ్స్ ఎటువంటి అవంచనియ ఘటనలు జరగకుండా డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గారు తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరడం జరిగింది అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు యంగలి మరియమ్మ, ఆళ్ళ వెంకట్రావు, నూతి వెంకటేశ్వరావు గారు వ్యవసాయ విస్తరణ అధికారులు వాసంతి, రాజేష్,కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి ఆర్ట్-క్రాఫ్ట్, డాన్స్ కాంపిటీషన్స్ లో

### గుమ్మళ్ళ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ



నేటిశుభోదయ-గోకవరం.: మండపేటలో ఈ నెల 28వ తేదీన జరిగిన మదర్ తెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీరాష్ట్ర స్థాయి కాంపిటీషన్లో 1200 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో గోకవరం మండలం, గుమ్మళ్ల దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో విన్నర్స్ 100 మందిని తీయగా అందులో ఏడుగురు విద్యార్థులు డ్రాయింగ్ లోనూ, ముగ్గురు విద్యార్థులు డాన్స్ లోనూ గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. మిగిలిన 14 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారు.ఈ పోటీ లలో గుమ్మళ్ళదొడ్డి పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ డి.వి.వి. శ్రీదేవిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. సురేష్ , ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీకాంతం, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.





## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా యువ నేత 'అడ్డాల మూర్తి నాయుడు' బర్తడే వేడుకలు..





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డాల శివ సూర్య చక్రవర్తి తనయుడు, యువ నేత అడ్డాల మూర్తి నాయుడు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా మూర్తి నాయుడు పుట్టినరోజు కేకును కట్ చేసి సంబరాల నిర్వహించారు. ఈ సందర్భంగా మూర్తి నాయుడు ని ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆశీర్వదించారు. కోరుకొండ మండలం గాడాల గ్రామంలో జనసైనికులు, గ్రామస్తులు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అటహాసంగా జరిగింది. స్థానిక నాయకులు అడ్డాల శ్రీనివాస్, మన్యం శ్రీనివాస్, అడ్డాల దొరబాబు, కొమ్మన శ్రీను, మన్యం కిషోర్, పడాల అనీష్, జనసేన కార్యకర్తలు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు

### అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు

### కొణిజర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొణిజర్ల మండలం కొణిజర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు. రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు. భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## అక్కున చేర్చుకున్న బిఆర్ ఎస్ నేత తోట రామారావు

### పాడె మోసి రుణం తీర్చుకున్న తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48 డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ వాసి దండు నరసింహ, 47 డివిజన్ బొక్కల గడ్డ ప్రాంత స్థిర నివాసితు రాలు మెటె రాములమ్మ మృతి చెందారు. మృతి పట్ల బిఆర్ ఎస్ జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 48 డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ వాసి దండు నరసింహ, 47 డివిజన్ బొక్కల గడ్డ వాని ప్రాంత స్థిర నివాసితురాలు మెటె రాములమ్మ మృతి చెందారు. వారి మృతి వార్త తెలిసిన వెంటనే డివిజన్ మాజీ కార్పొరేటర్, జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోట రామారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబం పోషకుని దిక్కును కోల్పోయామని ఆ భార్య, పిల్లలు రోదిస్తున్న



విషాదకరమైన సంఘటన చూసి చలించి కన్నీటితో వారిని ఓదారుస్తూ ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని





కలిపించి మా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని ఓదారుస్తూ ధైర్యాన్నిచ్చి మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి, పాడె కూడా మోసారు. తదనంతరం ఆ కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి రూ 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ ఎస్ నాయకులు తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష?, బాబా, కిషన్ నాయక్, రావుల నరసింహారావు గుత్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన..'

### రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ..

### నేటి నుంచి ఈనెల 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాడాల గ్రామంలో రీ సర్వే చేయబడి ప్రభుత్వం నూతనంగా జారీచేసిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను గ్రామ సచివాలయం వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. శుక్రవారం రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఫోటోలతో జారీ చేసిన పాసుపుస్తకాల్లో తప్పిదాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు..అన్ని ఇబ్బందులను అధిగమించి జగన్ బొమ్మ స్థానంలో ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్ తో కూడిన పాస్ బుక్ లను రైతులకు నేడు అందజేస్తున్నామన్నారు.



నేటి నుంచి ఈనెల 9 వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6688 గ్రామాల్లో రీ సర్వే చేసిన కూటమి ప్రభుత్వం వెబ్ ల్యాండ్ లోని వివరాలతో 21.80 లక్షల పాస్ పుస్తకాలు ముద్రణ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం, జనసేన పార్టీ నాయకులు అడ్డాల శివ సూర్య చక్రవర్తి, సొసైటీ అధ్యక్షులు పడాల మోహన్రావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అడపా శ్రీనివాస్, మన్యం శ్రీనివాస్, ముక్క రాంబాబు, నాతి పాము దొరబాబు, ప్రభుత్వ అధికారులు , జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్కే పురం ఓవర్‌బ్రిడ్జి మార్పులపై సీఎం ఆదేశాలు



నేరేడ్మెట్, జనవరి 2:(**నేటి శుభోదయ**): మల్కాజ్‌గిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిను కలసి, నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని ఆర్కే పురం ఓవర్‌బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం వల్ల స్థానికులకు ఇబ్బందులు కలగకుండా మార్గసరిదిద్దు చేయాలని, ఇండ్లు కోల్పోయే అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, నివాసాలు, దుకాణాలకు నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర?న్కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆర్కే పురం ఆర్మీ పాఠశాల నుంచి మిలిటరీ ఆసుపత్రి సమీపం వరకు ఆర్మీ భూమిలో రోడ్డును వెడల్పు చేసి ఓవర్‌బ్రిడ్జిని పొడిగించే అంశాన్ని అన్ని కోణాల్లో పరిశీలించి, రవాణా సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇదే సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిను కలసి, వల్లభ్‌నగర్ బేగంపేట్‌లోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని అల్వాల్ మండలానికి మార్చాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## సుబ్లేడు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ కు మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించిన వెటర్నరీ డాక్టర్ ఎస్ కే జానీ, విజయ్ రావు

### గ్రామంలో గొర్రెలకు నట్టల మందు పంపిణి నిర్వహించిన గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి



తిరుమలాయపాలెం జనవరి 2 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామలో నూతన సర్పంచుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ఆశీస్సులతో గెలిచిన సందర్భంగా, సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి సుబ్లేడు గ్రామ ఉపసర్పంచ్ భూక్యా అనీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన,వెటర్నరీ డాక్టర్ యస్ క్ జానీ, విజయ్ రావు ఈ కార్యక్రమంలో భాగంగా గొర్రెలకు నట్టల మందుల ఇంజక్షన్ లను పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచి భూక్యా అనిల్ కుమార్ నాయక్, వార్డు మెంబర్లు వెటర్నరీ డాక్టర్స్ గ్రామ ప్రజలు గొర్రెల పెంపకదారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు, సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి

### పర్యాటకుల సౌకర్యార్థం హరిత హొటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి

### జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఎ భవనం, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు,





అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం



మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హొటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ గా జాడి ప్రభాకర్ నియామకం



మంథని/పెద్దపల్లి,జనవరి-02 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన జాడి ప్రభాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎం. రవీందర్ గురువారం నియామక పత్రాన్ని జాడి ప్రభాకర్‌కు అందజేశారు. దళిత వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న జాడి ప్రభాకర్ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడంపై జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఈ నియామకాన్ని స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. జాడి ప్రభాకర్ ఎన్నో ఏళ్లుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పేదల హక్కుల కోసం పోరాటం చేయడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హుల వరకు చేరేలా కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఈ సందరరేగా నూతన మెంబర్ జాడి ప్రభాకర్ మాట్లాడుతూ... 1989 ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదే సమయంలో చట్టాన్ని దుర్వినియోగం చేసే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని స్పష్టం చేశారు. చట్టం ద్వారా నిజంగా బాధితులకు న్యాయం జరగాలన్నదే తన ఆశయమని పేర్కొన్నారు. ఎస్సీ-ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ద్వారా జిల్లాలో జరుగుతున్న అట్రాసిటీ కేసులపై పర్యవేక్షణ, బాధితులకు న్యాయం అందేలా చర్యలు, అధికారుల పనితీరుపై సమీక్ష వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. జాడి ప్రభాకర్ నియామకం ద్వారా పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ-ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

## కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): పోలవరం నియోజకవర్గం పోలవరం ఆర్ -ఆర్ పునరావాస కాలనీ చీడూరులో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని, ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలు ఘనంగా ప్రారంభించారు. అనంతరం కొంతసేపు క్రీడాకారులతో మైదానంలో క్రికెట్ ఆడిన కొవ్వాసు జగదీశ్వరి టీం ప్లేయర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపే లక్ష్యంగా ప్రతి టీము గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం కొవ్వాసు



జగదీశ్వరి మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన గ్రామాలలో యువత 20 టీమ్ లు ఈ మెగా టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎంతగానో కృషి చేస్తుందని అటువంటి అవకాశాలను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాప్ చైర్మన్ ఆదేశాలతో త్వరలో క్రీడా వికాస కేంద్రాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చి మంచి శిక్షణ అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్, కోండ్రుకోట సర్పంచ్ పైదా నాగరాజు, క్రీడాకారులు స్థానిక ప్రజలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## త్రాగునీటి సరఫరా పై క్షేత్రస్థాయిలో పరిశీలన



ముత్తారం:నేటి శుభోదయం:02 : ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో వాటర్ ట్యాంకుల నుండి ఇంటింటికి వెళ్లే పైప్ లైన్లు లీకేజీలు గుర్తించి మరమ్మతులు చేయించాలని గ్రామీణ త్రాగునీటి సరఫరా ఏఈ,మిషన్ భగీరథ ఎఈ లతో ఓడెడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నల్లా కనెక్షన్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో పరిశీలించారు. లీకేజీలు ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేయించాలని,దీనికి సంబంధించి అంచనా వ్యయం సిద్ధం చేయమని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్,వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్,కారోబార్ ప్రభాకర్,పంపు డ్రైవర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 2, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణాంతరం కూడా మానవత్వమే మార్గదర్శి బిబి సి బి ఎఫ్ సేవల సజీవ సాక్ష్యం



తిరుమలాయపాలెం జనవరి 2 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు సోమపొంగు పుల్లమ్మ బ్రతికున్నంత కాలం పేదలు బాధితులు ఆర్థిక సాయం అందిస్తూ భరోసా గాని సిపిఎఫ్ సంస్థ మరణాంతరం కూడా అదే మానవియసూర్తేని కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తుంది తిరుమలయపాలెం మండలంలో. గత నెలలో మృతి చెందిన సోమ పొంగు పుల్లమ్మ కుటుంబానికి దశదినము కర్మల నిర్వహణకు కావలసిన ఖర్చులకోసం సిబి ఎఫ్ చైర్మన్ గద్దల చందు అగస్టిన్ స్వయంగా ఆర్థిక సాయం అందజేశారు. అకస్మాత్తుగా కుటుంబ పెద్ద కోల్పోయిన తీవ్ర ఆర్థిక సంక్షేమం ఉన్న కుటుంబానికి ఈ సాయం గొప్ప ఊరటగా మారింది. ఈ సందర్భంగా సి.బి.ఎఫ్ చైర్మన్ గద్దల చందు అగస్టిన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆపర్ణ హస్తాలతో ఆదుకోవడమే మా కర్తవ్యం.జీవించి ఉన్నప్పుడు మాత్రమే కాదు మరణం కూడా వారి కుటుంబాలకు అండగా నిలవడమే సిబిఎఫ్ లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలో సేవా భావాన్ని నాటుతూ అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి తోడుగా నిలవడమే లక్ష్యంగా సిపిఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నయని ఈ సహాయం సోమన పొంగు పుల్లమ్మ కుటుంబానికి మాత్రమే కాదు గ్రామంలోని అనేకమంది మానవత్వం పై నమ్మకాన్ని మరింత బలపరిచింది. మానవతే ధర్మం సేవే లక్ష్యం అన్న నినాదాన్ని చూపిస్తున్న సిపిఎఫ్ సంస్థ నేటి సమాజానికి ఒక సూర్తేదాయక మార్గదర్శిగా నిలుస్తుంది. గద్దల సురేష్, గోవింద మధు, దార మల్ల వెంకటేశ్వర్లు,గోవిందానాగరాజు,బుర్ర వీరన్న,రాము, గంటా వీరభద్రం, ఏపూరి వరదయ్య,కొమ్ము అక్కమ్మ, మట్టే కళమ్మ, పోలే పొంగు రాంబాయి, పాల్గొన్నారు.

## వెంకటాపూర్ అంగన్వాడి లో అన్నప్రాసన్న కార్యక్రమం

### సర్పంచ్ బుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి




జనవరి 2: తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ దగ్గర చిన్నపిల్లలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న అన్నప్రాసన్న కార్యక్రమం వారి తల్లిదండ్రుల సమక్షంలో నూతన సర్పంచ్ బుజూరి పుష్పమ్మ అంజన్ రెడ్డి, అంగన్వాడి సిబ్బంది అందించడం జరిగింది.సర్పంచ్ బుజూరి పుష్కమ్మ మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న బాండ్లమ ృతం.చిన్నపిల్లల తల్లులు అందరూ కచ్చితంగా అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం అందించే పాలు,గుడ్లు, బాలామ ృతం వంటి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్,వార్డు సభ్యులు,అంగన్వాడి సిబ్బంది, ఆశ హెల్త్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వెల్జాల్, వేదాద్రి బ్రహ్మోత్సవాలకు ఎంపీ, ఎమ్మెల్యే,ఆహ్వానం

### ఈ నేల 9,10,11,తేదీలలో ఘనంగా
### శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు
### ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి



జనవరి 2 :తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఈ నేల 9,10,11,తేదీలలో జరిగే శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవలకు స్థానిక శాసనసభ్యులు



కసిరెడ్డి నారాయణరెడ్డి ని,మరియు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, పీసీసీ సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఏ.మధుసూదన్ రెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ .అంజయ్యగౌడ్,మాజీ ఉప సర్పంచ్ లు బి.నర్సింలు, ఎం.ఏ.అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి ఆరిఫ్, నాయకులు ఎల్ మల్లేష్ వద్దే రాజు,పులిజాల విష్ణు, ఏ కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నం ఫౌండేషన్ ను సందర్శించిన అటవీ శాఖ అధికారులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చీఫ్ కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ భద్రాద్రి సర్కిల్ డాక్టర్ డి బీమా నాయక్, ఖమ్మం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ విక్రమ్ సింగ్ లు శుక్రవారం సందర్శించారు. వి మంజుల ఖమ్మం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్,సత్తుపల్లి డివిజనల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టాస్క్ ఫోర్స్ ఖమ్మం ఎస్ బాలరాజు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖమ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆఫీసర్స్




డి బీమా నాయక్, విక్రమ్ సింగ్ అన్నం ఫౌండేషన్ సేవలను కొనియాడారు . ఈ సందర్భంగా అన్నం శ్రీనివాసరావుని అధికారులు, సిబ్బంది సమక్షంలో సత్కరించారు. భవిష్యత్తులో ఫౌండేషన్ లో ఉన్న అనాధలకు వీళ్ళకి కావలసిన సదుపాయాల గురించి అవసరాల గురించి ప్రభుత్వానికి తెలియపరుస్తామన్నారు. అన్నం ఫౌండేషన్ వంట చెరుకు కొరకు 10 టన్నుల వంట చేరుకును వితరణ అందించారు. అన్నం పౌండేషన్ లో ఉన్న 200 మంది ఏ దిక్కులేని దివ్యాంగులకు అన్నదానం తో పాటు కూడా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

### ఎనిమిది మంది అరెస్ట్



**తల్లాడ, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరము పై స్థానిక ఎస్సై ఎన్.వెంకటక ృష? ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం దాడులు చేశారు.ఈ దాడుల్లో ఎనిమిది మందినీ అరెస్టు చేసి,వారి వద్ద నుంచి రెండు పందెం కోళ్ళు,1500 రూపాయల నగదు,ఐదు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.**

## ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో ఎన్ఎస్ఎస్ శీతాకాల స్పెషల్ క్యాంప్

### గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా విద్యార్థునుల సేవా సంకల్పం...




తిరుమలాయపాలెం జనవరి 2 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శీతాకాల స్పెషల్ క్యాంపు ఘనంగా నిర్వహించబడింది. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యం వారం రోజుల పాటు గ్రామాన్ని దత్తత తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా భానోత్ రెడ్డి, ప్రిన్సిపల్ గవర్నమెంట్ మహిళా డిగ్రీ కళాశాల పాల్గొనగా, ఉపసభ అధ్యక్షులుగా విజయకుమారి హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ తిరుమలయపాలెం హాజరయ్యారు.ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ఈసం నారాయణ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందరరేగా వక్తలు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రధాన ఉద్దేశం సమాజసేవద్వారా




విద్యార్థుల్లో బాధ్యత, క్రమశిక్షణ, సేవా భావాన్ని, పెంపొందించడం అని తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామంలో పారిశుధ్యం, ఆరోగ్య%శీ% అవగాహన,విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్య, కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. ఈ శీతాకాల స్పెషల్ క్యాంపు విద్యార్థినులకు అనుభవాత్మక విద్య గానిలవడమే కాక గ్రామ అభివ ృద్ధికి దోహదపడే కార్యక్రమంగా నిలుస్తుంది అని తెలిపినారు.ఖమ్మం మహిళ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏడు రోజుల నిర్వహించే శ్రమదాన శిబిరం గ్రామంలోని చిన్న సమస్యలను గుర్తించి శ్రమదానంతో పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కళాశాల విద్యార్థులు చేస్తున్న సేవలకు తిరుమలా యపాలెం ధరావత్ సుజాత నరసింహారావు క ృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో చెత్త తొలగింపు, పరిసరాల శుభ్రత వంటి,,కార్యక్రమాల విద్యార్థులు పాల్గొన పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ శిబిరం మా పాఠశాల నుండి ప్రారంభం కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు శ్రమదానం మధ్యాహ్నం నాలుగు గంటల వరకు అవగాహన కార్యక్రమాలు సాయంత్రం 6:00 నుంచి సాంస్క ృతి కార్యక్రమాలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు లక్ష్యం ఇదే... సేవతో చైతన్యం అవగాహనతో మార్పు.,.... ఎన్ఎస్ఎస్ ( నేషనల్ సర్వీస్ స్కీమ్ ) క్యాంప్ యొక్క అసలు ఉద్దేశం గ్రామీణ ప్రజల్లో సామాజిక చైతన్యం స్వఛతే ఆరోగ్య అవగాహన విద్యాప్రధాన్నతం పై మేలుకొలుపు తీసుకురావడమే.ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు గ్రామంలో వెళ్లి ప్రజలతో కలిసి పనిచేస్తూ పారిశుధ్యం ప్రాధాన్యం పరిశుభ్రమైన జీవన విధానం తల్లిదండ్రులు పిల్లల విద్య వైపు చూపాల్సిన శ్రద్ధ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు సమాచారం అందించి వాటిని సద్వినియోగం చేసుకునేలాప్రోత్సహిస్తారు. ముఖ్యంగా ప్రజల్లో స్వఛతేతోనే ఆరోగ్యం సాధ్యమన్న భావన, చదువే అభివ ృద్ధికి మూలాధారం అన్న ఆలోచన,పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత, గ్రామ అభివ ృద్ధిలో ప్రజలే భాగస్వాముల అన్న చైతన్యం వంటివి బలపడతాయి. ఇది ఒక సేవా కార్యక్రమం మాత్రమే కాకుండా గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దే మార్పుకు బీజం వేసే ఉద్యమంగా ఎన్ఎస్ఎస్ క్యాంపు పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన్ ఉపాధ్యాయ బ ృందం పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ఎస్ఎస్,వాలంటీర్లు, డిగ్రీ విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ సేవా సూర్తి పెంపొందించాలని శిబిరం కొనసాగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత నరసింహారావు, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ రామ కుమారస్వామి, పి సావిత్రి, కవిత, సూర్యకుమారి, జానకిరామ్, సత్యనారాయణ, జానకి, విజయ, ఖమ్మం ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై దుకాణాల బోర్డుల ఆక్రమణ

### మౌనంగా మున్సిపల్ యంత్రాంగం

### మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో రోడ్లెక్కుతున్న షాప్ నేమ్ బోర్డులు, ఫ్లెక్సీలు ఎమ్మెల్యే హెచ్చరికలు ఉన్నా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

### రోడ్లపై మెట్లు, బోర్డులతో ప్రజలకు నిత్య ఇబ్బందులు వ్యాపారుల దౌర్జన్యం

మంచిర్యాల, జనవరి 2, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో దుకాణాల నేమ్ బోర్డులు, ఫ్లెక్సీ బోర్డులు నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ రోడ్లపైకి ఎక్కుతున్నాయి. షాపుల ముందు ఏర్పాటు చేస్తున్న భారీ బోర్డులు, ఇనుప ఫ్రేములు, మెట్లు రహదారులను ఆక్రమించడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పాటు ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్లపైకి బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం నిషేధమైనప్పటికీ, వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండానే తమ షాపుల ప్రచారం కోసం రహదారులను స్వంతంగా మార్చుకుంటున్నారు. పాదచారుల కోసం ఉద్దేశించిన ఫుట్‌పాత్‌లు పూర్తిగా దుకాణాల విస్తరణకు ఉపయోగించబడుతున్నాయి. వ




ృద్ధులు, మహిళలు, పాఠశాల పిల్లలు రోడ్డుపైకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ అక్రమ ఆక్రమణలపై ఇప్పటికే ఎమ్మెల్యే పలు సందరాల్లో మున్సిపల్ అధికారులను హెచ్చరించినా, క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. హెచ్చరికలు కాగితాలకే పరిమితమవుతుండగా, అక్రమ బోర్డులు యథావిధిగా కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. తనిఖీలు లేకపోవడం, చర్యలు తీసుకోకపోవడం వెనుక లోపాయికారీ వ్యవహారాలే కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లపై ఫ్లెక్సీ బోర్డులు, దుకాణాల ముందు మెట్లు పెట్టి ప్రజలను పరేషాన్ చేస్తున్న వ్యాపారులపై మున్సిపల్ యంత్రాంగం మౌనం పాటించడం ప్రజల్లో తీవ్ర అసంత ృప్తిని రేకెత్తిస్తోంది. ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం లేకుండా పరిస్థితిని వదిలేయడంతో నగరంలో క్రమశిక్షణ పూర్తిగా క్షీణిస్తున్నదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని అక్రమ బోర్డులను తొలగించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వ్యాపారులపై జరిమానాలు విధించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను సురక్షితంగా మార్చాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు. చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవన్న హెచ్చరికలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

## మా ఉద్యమంలో సమాజం కలిసి రావాలి

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి సంతోష్ చక్రవర్తి

### జర్నలిస్టుల నివాస హక్కు కోసం ఖమ్మంలో టిడబ్ల్యుజెఎఫ్ మోటార్ సైకిల్ ర్యాలీ

### జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి బర్త్ డే సందరరేగా అన్నం సేవ ఫౌండేషన్ లో పండ్లు పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల సాధన లక్ష్యంగా సమాజం జర్నలిస్టులకు తోడుగా కలిసి రావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -హెచ్ 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్



చక్రవర్తి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, అన్నం సేవా ఫౌండేషన్ లో అనాధ, అభాగ్యులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ సమాజం జర్నలిస్టులకు తోడుగా నిలబడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేవలం సానుభూతిగా మాత్రమే కాదని, అది సమాజ స్వీయరక్షణ కోసం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో సత్యాన్ని వెలికి తీయడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, పాలకులకు బాధ్యతను గుర్తుచేయడమే జర్నలిస్టుల ప్రధాన కర్తవ్యమని సంతోష్ చక్రవర్తి ఉద్ఘాటించారు. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులు ఉండటానికి గూడు లేక, అద్దె ఇళ్ళలో సతమతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ భవిష్యత్తుపై అనిశ్చితితో బతికితే సమాజానికి న్యాయం చేసే శక్తి క్రమంగా బలహీన మవుతుందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత అంశం కోసం సాగుతున్న ఉద్యమం కాదని, సమాజానికి నిజమైన స్వరం నిరంతరం కొనసాగేందుకు సాగే న్యాయపోరాటమని సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు. అందుకే ఈ పోరాటానికి సమాజం మొత్తం మద్దతుగా నిలబడి తమ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల చిరకాల కోరిక నివాసయోగ్యమైన ఇంటి స్థలం మాత్రమేనని, ఆ హక్కు సాధించే వరకు వెనుకడుగు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో అర్హులైన 325కి పైగా జర్నలిస్టు కుటుంబాలకు గూడు దక్కే వరకూ ప్రభుత్వాన్ని నిత్యం ప్రశ్నిస్తూ, రాజీలేని న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఇండ్ల స్థలాల సాధనకోసం కార్యాచరణ ప్రారంభిస్తున్నట్లు సంతోష్ చక్రవర్తి తెలిపారు. జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ పేరుతో కేటాయించిన 23.02 ఎకరాల భూమిని ఎలాంటి స్వార్థం, పక్షపాతం లేకుండా జర్నలిస్టులకు అప్పగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన 325 మందికి పైగా జర్నలిస్టులకు హామీ, జీవో మేరకు 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించడం ప్రభుత్వ బాధ్యతేనని స్పష్టం చేశారు. ఇది వ్యక్తిగత స్వార్థం కోసం చేసే పోరాటం కాదని, జర్నలిస్టు కుటుంబాల భవిష్యత్తు కోసం సాగే సమిష్టి న్యాయ ఉద్యమమని ఆయన పునరుదాటించారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉద ృతం చేస్తామని ప్రకటించారు. కొంతమంది దూరంగా ఉన్నా, అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టు నిస్సంకోచంగా ఈ న్యాయపోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ఐక్యతే మా బలమని, న్యాయపోరాటమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి నానబాల రామక ృష?, కోశాధికారి అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, లీగల్ అడ్వైజర్ పసుపులేటి శ్రీనివాసరావు, అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, సుధాగాని కరుణాకర్, కప్పల మధు గౌడ్, కందరపోయిన నాగక ృష?, వంగ పుంగమ గౌడ్, కొండల్, ఎలుగోటి వెంకట్, కరాటే వేణు, నాయిని స్వాతి, రాంబాబు, తుమ్మలపల్లి శ్రీనివాస్, షేక్ సోందుమియా, మల్లెల శిల్ప, కుంభం రవికుమార్, రమేష్, గంటేల కుమార్, మందాడపు మనోహర్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపమ్మ కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన గలిగ తిరపమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మెడికల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బొర్రా తిరపయ్య 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు మొబైల్ ద్వారా ద్వారా పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. బొర్ర తిరపయ్య అదే గ్రామానికి చెందిన వ్యక్తిగా గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలైన సహాయం అందజేస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో గ్రామ పెద్దల తో మాట్లాడుతూ .... నిరుపేదలైన వారి కుటుంబాలకు 5 వేల రూపాయలు అందిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెప్పల సత్యం,బొర్రా నరేష్, వార్డు మెంబర్లు బండ రాజేశ్వరి, దేవుళ్ళ కనకయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న ధాన్యానికి బోనస్ తో వ్యవసాయాన్ని పండగగా మార్చిన ప్రజా ప్రభుత్వం

## కన్నాల లో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకంలో

## కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి



మంథని, జనవరి02 నేటి శుభోదయ: సన్న ధాన్యానికి బోనస్ తో వ్యవసాయాన్ని పండగగా మార్చిన ప్రజా ప్రభుత్వం కు క ృతజ్ఞతలు తెలుపుతూ మంథని మండలంలోని కన్నాల లో రైతులు, కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య లు అన్నారు. గత ప్రభుత్వంలో వరి పంట వేస్తే ఉరి అన్న ప్రభుత్వం దానికి తోడు ప్రతి బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తూ వ్యవసాయరే రైతులను నిలువు దోపిడీ చేస్తూ నిరాశ నిస్ప ృహల్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేని పేస్టో కమిటీ చైర్మన్ గౌరవ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు సన్నధాన్యానికి రూ. 500 రూపాయలు రైతుల అకౌంట్లో బోనస్ డబ్బులు వేస్తూ రైతుల కళ్ళల్లో సంతోషాన్ని నింపుతున్న సందర్భంగా అలాగే కన్నాల గ్రామ ప్రజలు అడిగిన వెంటనే నాగారం ఎక్స్ రోడ్డు నుండి కన్నాల వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలు అలాగే కన్నాల మల్లెపెల్లి లింకురోడ్డు కోటి 80 లక్షల రూపాయలు, మొత్తం నాలుగు కోట్ల 30 లక్షల రూపాయల నిధులు రోడ్ల విస్తరణకు మంత్రి క ృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి తోకల మల్లేష్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పాపిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కావటి సమ్మయ్య యాదవ్, కావటి సందీప్ యాదవ్ బుధారపు రాజయ్య, నాంపల్లి వెంకటి, ఎన్ రెడ్డి బాలమల్లు, గ్రామ మహిళలు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలకు సీపీఐ(ఎం) సన్నద్ధం

## కార్పొరేషన్ ఎన్నికల లో సత్తా చాటాలి

## సీపీఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని, నున్నా




ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర కార్పొరేషన్ ఎన్నికలలో సీపీఐ ఎం సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం నందు పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం నియోజకవర్గం వర్క్ షాప్ లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ (ఎం) అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి తమ సత్తా చాటాలని సీపీఐ(ఎం) కి పూర్వవైభవం తెవాలని, ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఖమ్మం నగరంలో అనేకమంది అమరవీరుల త్యాగాలతో పార్టీ నిర్మించబడిందని తెలిపారు. పేదలు, బడుగులు,



బలహీన వర్గాల కోసం పనిచేసిన వారి ఆశయాలను కొనసాగించేందుకు ఎర్రజెండా ఎగురవేసి పార్టీ పునర్వైభవం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం మున్సిపల్ అభివ ృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. 35 ఏళ్ల పాటు సిపిఎం పార్టీ పాలనలో నగరం అనేక విధాలుగా అభివ ృద్ధి చెందిందని, ఎటువంటి పక్షపాతం లేకుండా స్వఛమైన పాలన సిపిఎం తోని సాధ్యమవుతుందని వారు గుర్తు చేశారు. పార్టీ ప్రజాప్రతినిధులు గెలిస్తేనే ప్రజలకు నిజమైన న్యాయం, సంక్షేమం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాస్, మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరా సాహెబ్, ఏం ఏ జబ్బార్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, భూక్యా శ్రీనివాస్ , డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పత్తిపాక నాగసులోచన, కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, షేక్ నాగుల మీరా , ఖమ్మం నగర కార్పొరేటర్లు ఎర్ర గోపి, ఎల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో పోలీస్ స్టేషన్ల అభివృద్ధికి అక్కినేని నాగేశ్వరరావు కళాశాల కమిటీ విరాళం లక్ష



గుడివాడ, జనవరి 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ): గుడివాడలో డి.ఎస్.పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి అక్కినేని నాగేశ్వర రావు కళాశాల కమిటీ తమ వంతు సహకారంగా 50వేలు, అలాగే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అభివ ృద్ధికి మరో 50వేలు అందజేసి, మొత్తం లక్ష రూపాయల చెక్కును అందించారు. చెక్కును కళాశాల కమిటీ అధ్యక్షులు ఎల్.ఆర్.కే. ప్రసాద్, వజ్రోత్సవ కమిటీ చైర్మన్ శ్రీ కొల్లి శ్రీనివాస రావు కలిసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండపల్లి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గుడివాడ పట్టణంలో పోలీసు విభాగం అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందజేసినట్లు తెలిపారు.

# వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో మంథని విద్యార్థుల ప్రతిభ




మంథని, జనవరి-02 నేటి శుభోదయ: నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ లో మంథని బాలికల పాఠశాల విద్యార్థినిలు పాల్గొని ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. శుక్రవారం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు సాయి దివ్య మనస్విని(8వ తరగతి), అనన్య (8వ తరగతి), కీర్తన ప్రియా (9వ తరగతి ), అక్షయ(9వ తరగతి )పాల్గొని, వ్యర్థ పదార్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చి ఎలా ఉపయోగించుకోవచ్చొ ప్రదర్శించి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 2, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. చేతన్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సురేష్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్-2025 వరకు పంట రుణాలకు 2 వేల 541 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 45 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీరకాలిక రుణాలకు గాను 922 కోట్ల రూపాయలకు గాను 323 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వ్యవసాయ రంగానికి 4 వేల 322 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 1 వేయి 572 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 437 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు లక్ష్యం 4.6 కోట్ల రూపాయలు, గ ృహనిర్మాణ రుణాల లక్ష్యం 269 కోట్ల రూపాయలకు గాను 34 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 5 వేల 936 కోట్ల రూపాయలకు గాను 2 వేల 81 కోట్ల రూపాయలు, ప్రాధాన్యేతర రంగాల క్రింద 1 వేయి 940 కోట్ల రూపాయలకు గాను 1 వేయి 256 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 11 వేల 272 మందికి 125 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 9 వేల 315 స్వయం సహాయక సంఘాలకు గాను 679 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 380 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 212 మంది లబ్దిదారులకు 2.07 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 15 వేల 486 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 24 వేల 389 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 3 లక్షల 28 వేల 275 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 39 వేల 20 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 105 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 9 మంది లబ్దిదారులకు, పాడి పశువులకు గాను 96 మంది లబ్దిదారులకు లబ్ది చేకూర్చడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివ ృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గ ృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివ ృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. షెడ్యూల్ తెగల మహిళలకు పట్టు పరిశ్రమ నిర్వహణపై శిక్షణ అందించి ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు క ృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దటీజ్ దయానంద్

## నిరాడంబర నేత విలువల కలబోత

## ముక్కుసూటి తనమే ఆయన నైజం

## మంచితనమే ఆయన ఆభరణం

ఖమ్మం, తల్లాడ, నేటి శుభోదయ ::: ప్రస్తుత సమాజంలో పదవులు,గొప్ప పేరు,పట్టుబడి కోరుకునేవారు చాలామంది ఉంటారు. అయితే ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలి,ఉన్నత శిఖరాలు అధిరోహించిన అణిగి మణిగి ఉండాలి అంటూ తానే ఒక నిదర్శనంగా నిలిచిన నాయకుడు. రాజకీయ ప్రత్యర్థులే కాదు సపక్షంలోని వారి సైతం హవాలా డబ్బుతో అనేక అడ్డంకులు సృష్టిస్తూ, తన ప్రతిష్టకు భంగం వాటిల్లెలా అనేక ప్రయత్నాలు చేస్తున్న,తాను నమ్మిన సిద్ధాంతం కోసం,తాను ఏర్పరచుకున్న లక్ష్యం కోసం కార్యదీక్షతో కంకణం కట్టుకుని ముక్కు సూటి తనంతో ఒకవైపు ముందుకు సాగుతూ,మరోవైపు మంచితనాన్ని తన ఆభరణంగా ధరించి మంచి మనిషిగా ప్రజల మనలను పొందుతున్న నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. తనని తన కుటుంబాన్ని నమ్మి,ఆదరించి ప్రజాక్షేత్రంలో తమకంటూ ఒక స్థానాన్ని కల్పించిన ప్రజల కోసం, ప్రత్యర్థులు అనేక ఆరోపణలు చేస్తున్న అదరక బెదరక అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను



పరిష్కరించడమే కాకుండా,సమస్యతో తన చెంతకు వచ్చిన రాజకీయ ప్రత్యర్థుల సమస్యలను సైతం తీరుస్తూ రాజకీయాల్లో విద్యావంతుడుగా తన మార్కును చూపిస్తున్నాడు. ఆకలితో ఉన్నవారికి గుప్పెడు అన్నం,ఆపదలో ఉన్న వారికి కొంచెం సహాయం,బాధలో ఉన్న వారికి నేనున్నానని ఓదార్పు,ఏ దిక్కు లేని వారికి దిక్కుచిగా నిలిచి నిజమైన మానవత్వం కలిగిన మంచి కుటుంబం నుంచి వచ్చిన నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్. స్వలాభం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం,ప్రగతి కోసం అని నిత్యం పరితపించే కల్మషం లేని నాయకుడు దయానంద్.2023 అక్టోబర్ నెల కంటే ముందు



వరకు తన కష్టార్జితం నుండి కొంత ధనాన్ని ప్రజాసేవ కోసం నిస్వార్థంగా ఖర్చు పెడుతూ సేవ చేస్తున్న రాజకీయ ప్రత్యర్థులు ఎన్నో అవరోధాలు, అడ్డంకులు స ృష్టించిన,తాను నమ్మిన సిద్ధాంతాన్ని విడవక, ఆపదలో ఉన్న వారికి కొండంత అండగా,పేదింటి వారికి కష్టంలో పెద్దదిక్కుగా మారి అసాధారణ పట్టుదలతో అంచలంచలమైన ఆత్మవిశ్వాసంతో,ఏదో సాధించాలనే తపనను కలగలిపి ప్రజలలో జన శక్తిగా ఎదిగిన నేత మట్టా దయానంద్.2023 వరకు దయానంద్ వెంట నడవాలన్న, ఆయన చేసే సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్న నాటి పాలకుల ఆంక్షలకు,ఒత్తిళ్లకు లోనై వెంట నడవాలి అనుకున్న నాయకులు సైతం వెనకడుగు వేసిన మనోధైర్యం కోల్పోకుండా ప్రజలే తన బలం,బలగం అంటూ,తన తోటి ఉన్న ఆరేడుగురు మట్టా సైన్యంతోనే అనేక సేవా కార్యక్రమాలు స్వఛ్ఛందంగా నిర్వహించాడు.ఎన్నికల సమయం ఆసన్నమైన సమయంలో ఓ బహిరంగ చర్చ కార్యక్రమంలో రాజకీయ



ప్రత్యర్థులు అవమానపరిచిన కృంగిపోకుండా అవమానాలే దీవెనలుగా భావించి ముందుకు సాగాడు.ఎక్కడైతే కోల్పోయామో అక్కడే సాధించాలని అనే ద ృఢ సంకల్పంతో తన నామినేషన్ విషయంలో అడ్డంకులు స ృష్టించిన 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తన భార్యను బరిలో దింపి గెలిపించుకున్న నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్. రోజురోజుకు సరికొత్త రాజకీయ ఆలోచనలతో ముందుకు సాగుతూ,దైవం అంటే గుళ్లో ఉండే విగ్రహం మాత్రమే కాదని మనలోని మానవత్వంమే అని నమ్మినవాడు,ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని తన చేతలలో చూపినవాడు,తన మాటతో,తన స్పర్శతో నేనున్నానని భరోసా కల్పించిన వాడు దయానంద్.ఎవరికైనా కష్టం వచ్చిన విషయం తెలిస్తే చాలు వెంటనే స్పందించి,వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ,పేద, ధనిక అనే తేడా లేకుండా సేవా సంకల్పంగా ముందుకు దూసుకు వెళ్తున్న నాయకుడు మట్టా. నియోజకవర్గ ప్రజల మనసుల్లో మనసున్న మారాజుగా స్థానం సంపాదించుకొని ప్రతి ఒక్కరికి బంధువుగా మారిన డాక్టర్ మట్టా దయానంద్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని జన్మదిన శుభాకాంక్షలతో... "నేటి శుభోదయ ".

# డ్రైవర్స్ కాలనీలో ఘనంగా గజ్జల పూజ కార్యక్రమం..

## ముఖ్య అతిథిగా హాజరైన కంబాల..

## గజ్జల పూజకు 1,50,000 రూపాయలు విరాళం.





నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం డ్రైవర్స్ కాలనీలో దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద రాత్రి కోలాట గజ్జల పూజ కార్యక్రమం, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. తొలిత ఆయనకు మహిళలు, కాలనీ ప్రజలు, బాణసంచా కాల్పులతో, పూలు జల్లుతూ, ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో ఘనంగా సత్కరించారు. దుర్గమ్మ అమ్మవారిని, వెంకటేశ్వర స్వామి వారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని, గజ్జల పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 1,50,000 రూపాయలు విరాళం అందజేశారు. కార్యక్రమం అనంతరం మహిళకు కోలాటం నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కోలాటం చేసిన మహిళలకు వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో కోలాటం నేర్చుకున్న మహిళలను ఆయన అభినందించారు. మన ప్రాచీనమైన కలలు, సంస్క ృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ



నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కర్రి మణికంఠ, పసల గణేష్, దోసపాటి సుబ్బారావు, తంటికొండ సురేష్, హనుమంత్, మండే గౌతమ్, అంబటి శ్రీను, చిన్నా సుబ్బారావు, దుర్గారావు, పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ వ్యవహార పద్ధతులపై స్పీకర్ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్



నేటి శుభోదయ వికారాబాద్ 02 జనవరి : తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన అసెంబ్లీ వ్యవహారపద్ధతులపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ గారి తీరుపై అసంత ృప్తి వ్యక్తం చేస్తూ, సభా నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వబోనని స్పీకర్ గారు చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ప్రతిపక్షాల పని ప్రజల తరపున ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం అని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షాల గొంతును నొక్కడమంటే ప్రజల గళాన్ని మూసేయడమే అని అన్నారు. ముఖ్యమంత్రి మాటల వాసన మూసి నదిని మించినదని, అసలు ప్రక్షాళన అవసరం సీఎం మాటలకేనని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సభాపతి పదవికి గౌరవాన్ని కాపాడుతూ, అన్ని పార్టీలకు సమానంగా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత స్పీకర్ గారిదని గుర్తుచేశారు. ఆ హోదాలో పక్షపాతానికి తావు ఉండకూడదని, లేదంటే ఆ పదవిని వదిలేయడం మంచిదని సూచించారు. సర్వపక్షాల వేదిక అయిన అసెంబ్లీలో, ప్రతిపక్షాల హక్కులను గౌరవించడం ప్రజాస్వామ్యానికి ప్రాణం అని డాక్టర్ ఆనంద్ గారి వ్యాఖ్యలతో స్పష్టమైంది.

# మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 250 మందిపై కేసులు : ట్రాఫిక్ ఏసీపీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: నూతన సంవత్సరం సందర్భంగా బుధ, గురు, రెండు రోజుల్లో నగర పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని, నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 76 మంది వాహనదారులతో పాటు కమిషనరేట్ వ్యాప్తంగా 250 మందిపై కేసులు నమోదు అయినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన వారికి శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారని తెలిపారు.

# గోకవరంలో పేకాట, కోడిపందాలపై దాడులు - పలువురు అరెస్ట్



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలంలోని ఇటికాయలపల్లి, రంప ఎర్రంపాలెం గ్రామాల్లో కోరుకొండ సి.ఐ ఎస్.వి.వి.ఎస్ మూర్తి ఆధ్వర్యంలో గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్, ఉమెన్ ఎస్సై బి.నాగమణి బ ృందాలు పేకాట, కోడిపందాల శిబిరాలుపై దాడులు చేసి 10 మందిని అరెస్ట్ చేసి, వారివద్ద నుండి రూ.13,000/- లు నగదు, 2 కోళ్లు, 2 కోడి కత్తులు, పేకముక్కలు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. మండలంలో జూదాలకు, కోడి పందాలకు తావులేదని, ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ రామారావు





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీజ ఫర్టిలిటీ సెంటర్, వైరా రోడ్, గుర్రం డెంటల్ కేర్, స్టార్ డయాగ్నొస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రులను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలు, రికార్డుల నిర్వహణ, పారిశుధ్యం, సిబ్బంది హాజరు, వైద్యసేవల కోసం తీసుకుంటున్న ధరల పట్టిక, అందుబాటులో వున్న నిపుణులైన డాక్టర్ల వివరాలను తెలిపే పట్టికలను పరిశీలించారు. హాస్పిటల్ సేఫ్టీ పరికరాలను, వైద్య పరికరాలను, పేషంట్లకు త్రాగునీరు, వెయిటింగ్ హాల్ లో చైర్లు, సరైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా ధరల జాబితా ను స్పష్టంగా ప్రదర్శించి, అదే ప్రకారం రుసుములు వసూలు చేయాలని సూచించారు. ఇచట "లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు – ఇది పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం శిక్షార్హ నేరం" అనే బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వాహణను నిబంధనల ప్రకారం సక్రమంగా చేపట్టాలని, స్కానింగ్ సేవలకు హాజరయ్యే రేడియోలాజిస్టుల పూర్తి వివరాలు డి.ఎం.హెచ్.ఓ. ఆఫీస్లో అందించాలని తెలిపారు. ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన నమోదిత వైద్యుల సేవలే అందించాలనీ, అనధికార వైద్యుల ద్వారా సేవలు అందించరాదని స్పష్టం చేశారు. చట్టనిబంధనలను ఉల్లంగించినట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రులపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన వైద్యసేవలు అందించాలని, ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, శ్రీజ ఫర్టిలిటీ సెంటర్ డా. కె. శ్వేత, గుర్రం డెంటల్ కేర్ హాస్పిటల్ డా.సునీల్ కుమార్, స్టార్ దయాగ్నొస్టిక్ ప్రైవేట్ ఆసుపత్రి డా. ప్రవీణ్ రెడ్డిలకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ అక్ట్ నియమ నిబంధనల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు వివరించారు.

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెయజేసిన

### వికారాబాద్ బిజెపి అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు



నేటి శుభోదయ వికారాబాద్ 02 జనవరి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని, వికారాబాద్ జిల్లా బీజేపీ నేతలు హైదరాబాద్లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, భారత ప్రభుత్వ విప్ గౌరవ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ గారికి శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ ం ఈ ఏడాది ఎంపీ గారి నేతృత్వం, సహకారంతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేతల సమావేశం సానుకూల, స్నేహపూర్వ వాతావరణంలో సాగింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామగ్రామానికి తీసుకెళ్లే దిశగా బీజేపీ పార్టీ ముందుకు సాగుతుందని నేతలు తెలిపారు.

## ప్రజాస్వామ్యం లో ఓటుతో గెలవాలి దౌర్జన్యంతో కాదు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/మహాముత్తారం, జనవరి-02 నేటి శుభోదయ: ప్రజాస్వామ్యంలో ఓటుతో గెలవాలి తప్ప దౌర్జన్యంతో కాదు,ఎన్నికల్లో ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడు మాత్రమే ర్యాలీలు తీసి సంబరాలు చేసుకుంటారు కానీ అధికార పార్టీ అభ్యర్థి ఓడినా డీజే లతో గ్రామం లో ర్యాలీలు తీస్తూ బిఆర్ఎస్ నాయకుల ఇంట్లో చొరబడి దాడి చేయడం ఏమిటని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ నాయకుల ఇంట్లో చొరబడి దాడి చేసిన బాధితులు కొర్ర జైసింగ్, కొర్ర విర్రన్న, గుగులోత్ రాంధన్,అజ్మీర సుజాత లను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ అభ్యర్థి ఓడితే 150 మంది ర్యాలీతో పోయి బి ఆర్ఎస్ నాయకుల ఇంట్లో చొరబడి కొట్టడం విడ్డూరంగా ఉందని, ప్రజాస్వామ్యంలో ఓటుతో గెలవాలి తప్ప గుండాయిజం, దౌర్జన్యం, కేసులతో ఓటర్లకు భయభ్రాంతులకు గురిచేసి గెలవడం కష్టమని ఆయన తెలిపారు. మీ నాయకుడు నేర్పించిన విద్య ఇదేనా అని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో ఇలాంటి సంఘటనలు మరెక్కడా చూడలేదని తెలిపారు. ప్రభుత్వం శిలా విగ్రహం లాగా ఒకే లాగా ఉండదని అది ఐదు ఏళ్లకు ఒకసారి మారుతూ ఉంటుందని ఆ విషయాన్ని అధికార పార్టీ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. ఇంట్లో చొరబడి బిఆర్ఎస్ నాయకులను కొట్టిన ఇంతవరకు ఏలాంటి చర్యలు పోలీసులు తీసుకోలేదని అన్నారు. రెండున్నర ఏళ్ల తర్వాత కచ్చితంగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు.

## విచారణకు ఆదేశం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేషన్ పాడు గ్రామ సమీపంలో వివేకానంద స్కూల్ బస్సు బోల్తా పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి తో ఫోన్ లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిమితికి మించి స్కూల్ బస్సులో విద్యార్థులను తీసుకెళ్లడం పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి కారణమైన స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్ లో జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

## ప్రయాణాలకు మెరుగైన వసతులు : సరిరాం




ఖమ్మం , నేటి శుభోదయ ::: ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం రిజినల్ మేనేజర్ ఏ సరిరాం సంబంధించిన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖమ్మం నూతన బస్టాండ్ లో ప్రతేక అడ్వాన్స్ టికెట్ బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ ను ప్రారంభించారు. టికెట్ బుకింగ్ విధానం లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య, బస్టాండ్ కంట్రోలర్, సిబ్బంది పాల్గొన్నారు.




# నేషనల్ హైవే, మోర్తు ఉన్నత అధికారులతో...

# ఉమ్మడి కృష్ణాజిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీల సమీక్షా సమావేశం

**ఎంపీ బాలసౌరి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న.... గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడివాడ మెయిన్ రోడ్ల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో నిధులు మంజూరు కానున్నాయి.**

**వార్షిక సంవత్సరంలోనే 216 జాతీయ రహదారి అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం**

**ఆర్ఓబి నిర్మాణానికి.....రైలు సర్వీస్ ల దారి మల్లింపునకు అనుమతులు**

**సాంకేతిక కారణాలతోని గుడివాడలో ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి.**



మచిలీపట్నం జనవరి 2 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ): గుడివాడ నియోజకవర్గ పరిధిలో జాతియ రహదారుల అభివృద్ధి పనులకు కేంద్ర బడ్జెట్లో నిధులు అవుతున్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న రైల్వే గేట్లపై ప్లై ఓవర్ నిర్మాణానికి అవసరమైన రైలు సర్వీస్ ల దారి మల్లింపుకు అనుమతులు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధి, నూతన ప్రాజెక్టులపై మచిలీపట్నంలోని ఎంపీ వల్లభనేని బాలసౌరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలసౌరి ,విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని చిన్ని,గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల



రాము,ఉమ్మడి జిల్లాల పరిధిలోని పలువురు శాసనసభ్యులు, నేషనల్ హైవే, మోర్త శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.గుడివాడ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న, జరగనున్న అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. పలు ప్రాజెక్టుల ఆవశ్యకతను అధికారులకు ఎమ్మెల్యే రాము వివరించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సమావేశంలో జరిగిన అంశాలను వివరించారు. సమావేశం ఎంతో సంతృప్తిగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. గుడివాడలోని పలు ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగుతున్నాయన్నారు. గుడివాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న మెయిన్ రోడ్డు పనులు కూడా త్వరలో ప్రారంభం అవుతాయని తెలిపారు. గుడివాడ టు కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, గుడివాడ మీదగా ఉన్న మచిలీపట్నం టూ నూజివీడు 216 అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కానున్నట్లు చెప్పారు సమావేశంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, గద్దె రామ్మోహన్,మండలి బుద్ధప్రసాద్,కాగిత కృష? ప్రసాద్,వర్ల కుమార్ రాజా, కేంద్ర శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కెక్కిన డాక్టర్ ఎమ్మెస్వి సత్యనారాయణ బాబు

### సత్కరించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, జనవరి 2 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) : గుడివాడ కి చెందిన ప్రముఖ వక్త, కవి, రచయిత డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది) ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్య ఉత్సవాలు -2025 సందర్భంగా ఆయన ఆ కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కింది. నిర్విరామంగా కార్యక్రమం యాంకర్ గా అలరించిన డా సత్యనారాయణ బాబు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకొళ్ళ నారాయణ, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, పెలికాన్ హాస్పిటల్స్ అధినేత్రి డాక్టర్ వై. రోజా, రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వై నాగేశ్వరరావు, కూచిపూడి సిద్ధేంద్రయోగి కళాక్షేత్రం ఆచార్యులు వేదాంతం రాధేశ్యాం, ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, మరీదు శ్రీనివాసరావు, జాతీయ నృత్య ఉత్సవాలు నిర్వహించిన కుమారి జయిన్య తదితరులు "సువర? స్వర సభా వాక్ భూషణ" బిరుదు ప్రదానం చేసి డిసెంబర్ 21 న ఘనంగా సన్మానించారు. 14 గంటల నిరాటంకంగా సభా నిర్వహణ చేసిన సందర్భంలో "ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్" వారు కూడా "సుప్రీం అవార్డ్ ఫర్ డిస్టింగిష్డ్ యాంకరింగ్" అవార్డు విడుదల చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము గురువారం ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాన్ని డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు కు అందచేశారు. అలాగే సబా వాక్ భూషణ బిరుదు ప్రదానంతో విశిష్ట కళా పురస్కారం కూడా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందచేశారు. సత్యనారాయణ బాబు 2500 సభలకు పైగా మాట్లాడిన అనుభవం ఉంది. ముఖ్యంగా జీవిత చరిత్రలు రచయించడంలో నిషా?తులు. 300 పైగా ప్రముఖుల జీవిత చరిత్రలు రచించారు. పద్మశ్రీ గుత్తా మునిరత్నం నాయుడు, పద్మశ్రీ త్రిపురనేని హనుమాన్ చౌదరి, పద్మశ్రీ డాక్టర్ గోఖలే, చుక్కా రామయ్య, సినీనటుడు మురళి మోహన్, విజయ డెయిరీ చైర్మన్ మండవ జానకి రామయ్య, బందరు లడ్డు ఫేం తీపి తానీషా తాతారావు జీవిత చరిత్ర- 2 , యెర్నేని వంశ వృక్షం, యాకమూరు సుధీర్ టింబర్ డిపో నూకల లింగమూర్తి, సుధాకర్ పైప్స్ మీలా సత్యనారాయణ ఇలా వందలాది మంది విజేతల జీవిత చరిత్రలు రాసి 2018 లో బయోగ్రాఫర్ మరియు హ్యూమర్ రంగాలలో ఆయన గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అలాగే విశాలాంధ్ర రాఘవాచారి, పిన్నమనేని కోటేశ్వరరావు చేతులు మీదుగా "లి సభా నిర్వహణ దక్షలి" బిరుదును సొంతం చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రముఖ లాఫింగ్ క్లబ్ గా పేరుగాంచి జబర్దస్త్ వంటి కామెడీ షో లకు బీజం వేసిన ప్రముఖ హాస్య రస సంస్థ నవ్వుల పొదరిల్లు వ్యవస్థాపక అధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు ప్రజలకు వినోదాన్ని పంచి తన ఇంటి పేరు నవ్వుల పొదరిల్లు సత్యనారాయణ బాబు గా చేసుకున్నారు. గోసేవ, ఆధ్యాత్మిక రంగాలలో సేవలందిస్తున్న వారికి అనేక సంస్థలు వేలాది సన్మానాలు చేసి గౌరవించుకున్నాయి. కళారంగంలో తెలుగు విశ్వవిద్యాలయం రూపొందించిన రంగస్థల "లి నాటక విజ్ఞాన సర్వస్వంలి" రచయితల్లో ఆయన ఒకరు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ త్రిసభ్య కమిటీ సభ్యులు. జేసీస్ క్లబ్ గవర్నింగ్ బోర్డు సభ్యులుగా పనిచేశారు. కోస్తాప్రభ, ఆంధ్రభూమి, ఉదయం, వార్త, వనితా జ్యోతి తదితర పత్రికలలో ఉపసంపాదక, సంపాదక బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన సందర్భంగా గుడివాడ ప్రముఖులు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసారు. వారిలో గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ,అమరావతి బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాటూరి రంగనాథ్,పల్లెబాట రాజా, యార్లగడ్డ సుధారాణి, డాక్టర్ పొట్లూరి వంశీ, డా వై. రోజా, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, త్రివేణి శంకర్ , నరహరిశెట్టి ప్రసాద్, ఆర్వీయల్ నరసింహారావు, డా చలసాని నవీన్, సరస్వతి క్షేత్రం పవన్ కుమార్, నవోదయ శ్రీనివాస్, వంగా శ్రీనివాస్, మట్టా రాజా, కోలవెన్ను కృష్ణా తదితరులు ఉన్నారు.

## పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు

### ఇందిరా నగర్ మసీదులో సైకిళ్లు బహుకరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర పరిధిలో గల ఇందిరా నగర్ కాలనీ లోని ఏక్ మీనార్ మసీదులో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం సైకిళ్లు బహుకరించారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రతి రోజూ ఐదు పూటల నమాజ్ కు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏక్ మీనార్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో 40 రోజుల పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో 8 మంది విద్యార్థులు పోటీ పడగా అందులో నలుగురు మాత్రమే ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా 40 రోజులు మసీదు లో నమాజ్ కు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు సాద్ అమీన్ ఖాన్, మహ్మద్ రయ్యాన్, షేక్ ఆఖిబ్ అహ్మద్, షేక్ అమీర్ బాషా లకు మసీదు కమిటీ ఆధ్వర్యంలో సైకిళ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మీనార్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, ఇమామ్ ఖతిబ్ హాఫిజ్ అమిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప..

### అయ్యప్ప స్వామి సేవలో ఇద్దరు మిత్రులు..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, శుభం ఇండస్ట్రీ అధినేత జగదీష్ ప్రసాద్ శర్మ

### ఎమ్మెల్యే తరపున సీనియర్ కాంగ్రెస్ నేత అగ్గునూరు బస్వం పూజలు..

### పూజా కార్యక్రమాలతో పరవశించిన భక్తజనం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి జనవరి 02 : అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప అన్న నినాదాలతో ఆలయ ప్రాంగణం మారం మోగింది.. అయ్యప్ప స్వామి భజనలతో భక్తజనం పులికించి పోయారు..షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో శుక్రవారం దృశ్యం ఇది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అతనితో పాటు చదువుకున్న మిత్రుడు శుభం ఇండస్ట్రీస్ అధినేత జగదీష్ ప్రసాద్ శర్మ కలిసి అన్న వితరణ కార్యక్రమాన్ని ఆలయంలో అయ్యప్ప స్వాముల కోసం చేపట్టారు. అయితే అసెంబ్లీ కారణంగా ఉదయం పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనగా, అన్న వితరణ కార్యక్రమంలో ఆయన తరపున సీనియర్ నేత అగ్గునూరు బస్వం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊరేగింపుగా భజనలు, పాటలతో వెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించి అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నవితరణ చేశారు. జగదీష్ ప్రసాద్ శర్మ కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, ఇరుముడుల నిమిత్తం వచ్చిన స్వాముల కుటుంబాల సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష?య్య, మాజీ కౌన్సిలర్ చింటూ, ఎల్ ఎన్ గార్డెన్ కృష? కుమార్, క్యాసెట్ శీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోరాటప్రతిమకు ఆదర్శం పలిమెల వాసులు

### ప్రతిపక్షంలో ధైర్యంగా ఉండటం గొప్ప విషయమే

### పార్టీకి అండగా ఉంటామనే మాట ఎంతో విలువైంది

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/పలిమెల, జనవరి-02 నేటి శుభోదయ: స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా అధికార పార్టీకి ఎదురుగా నిలబడి బరిలో నిలిచిన పలిమెల బీఆర్ఎస్ పార్టీశ్రేణుల పోరాట ప్రతిమ ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పలిమెల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడిగా ఆలం సత్యనారాయణను నియమించినట్లుప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉంటూ ధైర్యంగా ఎన్నికల్లో ముందుకు సాగడం ఎంతో గొప్ప విషయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పార్టీని వీడినా అధైర్యపడకుండా తమకే మేమున్నాం అన్నా అంటూ ధైర్యం చెప్పిన తీరును ఏనాడు మరిచిపోనని అన్నారు. ఈనాడు డబ్బులు గెలుపునిస్తాయి కావచ్చు కానీ ఎప్పటికి డబ్బులు పని చేయవనే విషయాన్ని గమనించాలన్నారు. డబ్బులు ఉన్నా లేకున్నాధైర్యం బరిలో నిలిచి విజయం సాధించిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని వాళ్లను మనం స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ కాలమేనని, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మన అభ్యర్థులే గెలుస్తారని, ఆ దిశగానే మనం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఉత్తమ సీఐగా నందీశ్వర్రెడ్డి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)జనవరి 2: రాచ కొండ పోలీస్ కమిషనరేట్లో 2025కు గాను ఉత్తమ పోలీస్ ఇన్స్పెక్టర్గా యాచారం మండల ఇన్స్పెక్టర్ ఎ.నందీశ్వర్రెడ్డి ఎంపికయ్యారు. నిక్క చ్చిగా ప్రజలకు సేవలందిస్తున్నారే గుర్తింపు తెచ్చుకున్నారు. తరచూ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం తాగివాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పట్టుబడ్డ వారికి ఇటీవల ఇబ్రహీంపట్నం కోర్టు ట్రాఫిక్ విధులు నిర్వహింప చేయ డంతో డ్రంకెన్ డ్రైవ్ కేసులు కొద్దిమేర కట్టడయ్యాయి. నందీశ్వర్రెడ్డి సీఐ గా వచ్చిన్నప్పటి నుంచి రోడ్డు ప్రమాదాలు కొద్దిమేర తగ్గాయి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## అయ్యప్ప స్వామి దీవెనలతో నా కుమారుడు చల్లగా ఉండాలి

### నందిగామ కోపరేట్ బ్యాంక్ చైర్మన్ తోట రాజగోపాల్

### కుమారుని పుట్టినరోజు సందరరేగా స్వాములకు అన్న వితరణ





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 02 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలం పరిధిలోని ధర్మశాస్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో శ్రీ శ్రీ శ్రీ గిరీషన్ సతీష్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం రెండవ రోజున రంగపూర్ గ్రామానికి చెందిన నందిగామ వ్యవసాయ కమిటి చైర్మన్ తోట రాజగోపాల్ తనయుడు తోట యశ్వంత్ పటేల్ పుట్టినరోజు సందరరేగా అయ్యప్ప మాలదారణ స్వాములకు అన్న వితరణ చేశారు...ఈ సందరరేగా అన్నదాన ప్రభువు తోట రాజగోపాల్ మాట్లాడుతు...మాలధారణ స్వాములకు అన్న వితరణ చేయడం ఎంతో సంతోషకరమని ప్రతి సంవత్సరం 2వ తేదీన నా కుమారుని పుట్టినరోజు సందరరేగా స్వాములకు అన్న వితరణ చేయడం జరుగుతుందని ఇది మా పూర్వజన్మ సుక ృతమని తెలిపారు.అన్న దాన కమిటీ వారు అన్నదాన ప్రభువు అందుబాటులో లేకపోవడంతో శాలువా పూలమాల ప్రసాదం నివాసానికి పంపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..ఆ అయ్యప్ప స్వామి క ృపా దయ ఎల్లప్పుడూ అన్నదాన ప్రభువు కుటుంబ సభ్యులపై ఉండాలని,ఆయన కుటుంబ సభ్యులను దేవుడు చల్లగా చూడాలని ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు....ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి, ఏదిరా శ్రీకాంత్, తుమ్మల నరసింహ యాదవ్,షణ్ముఖం పూజారి, తప్పుదు నరసింహ,బుడ్డమొల్ల రమేష్,అన్నదాన కమిటీ సభ్యులు చించేటి క ృష?, లింగం గౌడ్,నిరంజన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు....

## లంచం తీసుకుంటూ కొల్లూరు పి ఎస్ఐ ఏసిబి ట్రాప్‌లో చిక్కాడు



సైబరాబాద్, నేటి శుభోదయ ::: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. రమేష్ లంచం డిమాండ్ చేస్తూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) అధికారుల ట్రాప్‌లో పడ్డాడు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని కొల్లూరు రక్షకభట నిలయంలో నమోదైన కేసులో ఫిర్యాదుధారి పేరు తొలగించేందుకు రూ.30,000 లంచం కోరాడు. అధికారుల వెల్లడించిన వివరాల ప్రకారం... ఎస్ఐ ఇప్పటికే రూ.5,000 తీసుకుని, మిగిలిన మొత్తం నుంచి రూ.20,000 లంచం పొందుతున్న సమయంలో ఏసిబి జాలంలో చిక్కాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టారు.

**ప్రజలకు ఏసిబి సూచన**

ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు. అవినీతి నిర్మూలణంలో ప్రజల సహకారం కీలకమని ఒక్కసారి గుర్తు చేశారు.

## పీల్డు అసిస్టెంట్ల 6నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)జనవరి 2: ఉపాధిహమిని నిర్వీర్యం చేయడంలో భాగంగానే 6నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య శుక్రవారం అన్నారు. పీల్డు అసిస్టెంట్ల 6నెలల పెండింగ్ వెతనాలు విడుదల చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీలు ఈరోజు సూపర్ ఎండెంట్ (ఎంపీడీఓ ఆఫీస్)గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింగి గత సంవత్సరం జులై 2025 నుండి డిసెంబర్ 2025 వరకు వారికీ వచ్చే చలిచాలని జీతాలు రాక పోవడం వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు జిల్లాలో పని చేస్తున్న అన్ని మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు కు జీతాలు వచ్చి కేవలం యాచారం కందుకూరు మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లకు రాకపోవడం దుర్మార్గం ఈ విషయన్ని అనేకసార్లు అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు కావున ఉపాధిహమి చట్టం ఏర్పడ్డ నుండి పనిచేస్తున్నారు బిజెపి ప్రభుత్వం 2వ సారి అధికారం లోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చెయ్యడం కోసం అనేక మార్పుల చేర్పులు చేసి కూలీలకు సకాలంలో కూలి డబ్బులు చెల్లించక పోవడం పీల్డు అసిస్టెంట్లకు కూడా సకాలంలో జీతాలు చెల్లించక పోవడం వారు పెట్రోల్ పోసుకొని తిరగడం అప్పుల పాలు ఐతున్నాయు పొమ్మనలేక పొగపెట్టినట్లు ఉంది బిజెపి కేంద్ర ప్రభుత్వం తీరు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమం లో మాజీ మండల ప్రసిడెంట్ ఎం శ్రీమన్నారాయణ ఏఫ్ఏ ల సంఘం మండల అధ్యక్షులు ఎం శ్రీనివాస్ వ్యకాస మండల అధ్యక్షులు కె జంగయ్య ఏఫ్ఏ లు ఐలయ్య నర్సింహ్ అశోక్ శేఖర్ రెడ్డి జగన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో తిరుమల తిరుపతి దేవస్థాన ఆలయ నిర్మాణం..




మంథని, జనవరి-02 నేటి శుభోదయ: టీటీడీ ఆలయం, కళ్యాణ మండపాన్ని మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కు ఎదురుగా గల మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం కు చెందిన ఖాళీ స్థలంలో నిర్మించాలని కోరుతూ మంథని ఆర్డిఓ సురేష్ కు మాజీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెజ్జంకి దిగంబర్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరితోపాటు బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 02 నేటి శుభోదయ: హైదరాబాద్ ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామక ృష?  కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందరరేగా నిజామాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి బొబ్బిలి రామక ృష?కు సూచించారు.అనంతరం ప్రజాభవన్లో నిర్వహిస్తున్న నీటిపారుదల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# ఉద్యమకారుల సమాధుల మీద బీఆర్ఎస్ అధికార పునాదులు..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ధ్వజం..

### అమరవీరులకు కనీస గౌరవం ఇవ్వలేదని విమర్శ..

### స్థూపం నిర్మాణానికి 12 ఏండ్లు పట్టాలా..

### నిజమైన తెలంగాణను ఆకాంక్షించింది అమరవీరులే

### ఉద్యమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపానికి భూమి పూజ




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 02 : అమరవీరులుగా మారిన తెలంగాణ ఉద్యమకారుల సమాధుల మీద బీఆర్ఎస్ పునాదులు నిర్మించుకొని దశాబ్ద కాలం పాటు రాజ్యమేలినా వారికోసం ఒక్క స్థూపాన్ని నిర్మించలేని దుస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ సమీపంలో అమరవీరుల స్థూపం నిర్మా నిర్మాణానికి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ అమరవీరులు, ఇప్పుడున్న ఉద్యమకారులు నిజమైన తెలంగాణను ఆకాంక్షించిన వ్యక్తులని ప్రశంసించారు. అలాంటి వ్యక్తులకు బీఆర్ఎస్ హయాంలో కనీస గౌరవం దక్కలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎలాగో అమరవీరులకు సరైన గౌరవం దక్కలేదని, ప్రస్తుత ప్రభుత్వమైన వారి కుటుంబాలకు అండగా ఉండాలని కోరుకుంటున్నానని ఈ సందరరేగా ఆయన అన్నారు.



అమరవీరుల స్తూపం ప్రతిపాదనను తన వద్దకు తెచ్చినప్పుడు తాను వెన్నంటి ఉంటానని హామీ ఇచ్చానని, ప్రస్తుతం దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేయడమే లక్ష్యమని వెల్లడించారు. ఎలాంటి కార్యక్రమాలైనా జరుపుకునేందుకు వీలుగా ఈ స్థూపం వద్ద ఒక వేదిక కూడా నిర్మిస్తున్నట్లు ఈ సందరరేగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టిజెఎసి ఛైర్మన్ జనార్ధన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమ కారుల వెలోరే అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్ రాంరెడ్డి, టిజెఎసి నేత షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరక్టర్ త్రిప్పిశెట్టి కర?కర్, తెలంగాణ ఉద్యమ కారులు మంగులల్ నాయక్, ఎమ్మే సత్తయ్య, టీజేఏసీ నేతలు రామరావు,ఎం వెంకట్ రెడ్డి, నక్క బాలరాజు, తెలంగాణ ఉద్యమ కారుల వెలోరే అసోసియేషన్ కో కన్వీనర్ జాంగారి రవి , టిజెఎసి రాష్ట్ర నేత శ్రీనివాస్ రాజు, సంఘాల నేతలు తిరుమలయ్య, హెల్త్ శ్రీనివాస్, సత్యం,పులి మామిడి విరంజయ్య గౌడ్,అర్జునప్ప, బాధేపల్లి సిద్దార్థ, టెలిఫోన్ వెంకటయ్య, రవీంద్రనాథ్,గొర్ల రాము, మేకల వెంకటేష్, అన్నారం బాలు నాయక్, అదెల్ల రాజు,మందారం నర్సింహులు, నర్సింహులు, కృష్ణ, సోలిపూర్ శివ,తెలంగాణ అమరుడు పాపకంటి శేఖర్ సోదరుడు క ృష్ణ,తెలంగాణ జర్నలిస్ట్ ఉద్యమ కారులు మోహన్ రెడ్డి, ఖాజా పాషా(కేపి), భవాని వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బాలరాజు గౌడ్, అగ్గనూర్ బస్వం, జాకారం చంద్ర శేఖర్, మురళీ మోహన్ అప్పీ,మాణిక్యం, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం, శుక్ర వర్ధన్ రెడ్డి,గంట్ల వెళ్లి గ్రామ సర్పంచ్ శివ కుమార్, మంచి రేవుల అశోక్, తదితరులు పాల్గొన్నారు..

## నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ జనవరి 2, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం సాయంత్రం లోని సమీక ృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ మున్సిపల్ మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలకు జిల్లా గిరిజన అభివ ృద్ధి అధికారి రమాదేవి, ఎన్నికల




సిబ్బందికి ఎన్నికల నిర్వహణలో అవసరమైన వాహనాలు సమకూర్చేందుకు జిల్లా రవాణా అధికారి, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి జిల్లా ఉద్యానవన అధికారి అబ్దుల్ నదీమ్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ కు డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మీడియా కమ్యూనికేషన్ కు జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతిరోజు నివేదికలు సమర్పించే నోడల్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు వ్యవహరించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ ప్రదేశాలు, పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ముసాయిదా ఓటరు జాబితా సవరణలో భాగంగా వార్డుకు సంబంధించిన ఓటరు అదే వార్డులో ఉండే విధంగా ఫోటో ఓటరు జాబితా రూపొందించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్వీకరణ కేంద్రాలను గుర్తించాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లపై నివేదిక సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి జనార్ధన్ రెడ్డి ఇంటిపై కాల్పులు, ఒకరు మృతి

### బళ్లారిలో టెన్షన్, టెన్షన్



బళ్లారి, నేటి శుభోదయ ::: బీజేపీ ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డిపై అర్ధరాత్రి దాడులు జరిగాయి. ఆయన ఇంటిపై కాల్పులకు తెగబడ్డారు. ఈ క్రమంలో గంగావతి ఎమ్మెల్యే అయిన గాలి జనార్దన్ రెడ్డి బళ్లారి సిటీ ఎమ్మెల్యే భరత్ రెడ్డి వర్గాల మధ్య గురువారం మధ్య రాత్రి నుంచి కాల్పులు ఘర్షణలు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీశాయి. బళ్లారిలో కాంగ్రెస్ నేతలు వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించ నున్నారు. ఈ సందరరేగా కాంగ్రెస్ వర్గీయులు గాలి జనార్దన్ రెడ్డి ఇంటిదగ్గర ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేశారు. దీనిని గాలి జనార్దన్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. గాలి జనార్దన్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వర్గీయులు రాళ్లు రువ్వడం వివాదం రాజుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడి చేసుకున్నాయి. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుతూ తుపాకులతో కాల్పులు జరిపారు. తుపాకి కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ (30) మ ృతి చెందారు. ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చిలికి చిలికి గాలి వానగా మారాయి. పోలీసులు, ఎమ్మెల్యే భరత్ రెడ్డి వర్గీయులు తన పైన, తన కుటుంబీకుల పైన, తన కార్యకర్తల పైన కాల్పులు జరిపారని గాలి జనార్దన్ రెడ్డి వర్గీయుల ఆరోపణలు చేస్తున్నారు. కాదు.. కాదు.. గాలి జనార్దన్ రెడ్డి వర్గీయులు జరిపిన కాల్పుల్లోనే తమ కార్యకర్త మ ృతి చెందాడని కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం బళ్లారిలో ఉద్రిక్తత కొనసాగుతుంది. కాగా బళ్లారిలో రెండు దశాబ్దాల నాటి పగలు కక్షలు కార్పన్యాలు బద్దలైనట్లైంది. 20 ఏళ్ల నుంచి గాలి జనార్దన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మధ్య వర్గ కక్షలు, రాజకీయపగలు ఉన్నాయి. సూర్యనారాయణ రెడ్డి కొడుకే ప్రస్తుత బళ్లారి సిటీ ఎమ్మెల్యే భరత్ రెడ్డి. అయితే వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ సందరరేగా రెండు వర్గాల మధ్య ఘర్షణలకు కేంద్రంగా మారింది. ఇది ప్రస్తుతం బళ్లారి అంతట తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మాజీ మంత్రి శ్రీరాములు స్వయంగా వచ్చి చెప్పిన కూడా రెండు వర్గాలు వినే పరిస్థితి కనిపించలేదు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ముగించుకొని గంగావతి నుంచి బళ్లారికి రాత్రి జనార్దన్ రెడ్డి రాగానే ఒక్కసారిగా కారు పైకి, ఇంటి పైకి రాళ్లు, కాల్పులు జరిగాయి. ఈ దాడుల్లో గాలి జనార్దన్ రెడ్డికి ఎలాంటి హాని కలగలేదు. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నారు. దాడుల నేపథ్యంలో బళ్లారి అంతట 144 సెక్షన్‌ను అధికారులు అమలు చేస్తున్నారు. మాజీ మంత్రి, గంగావతి ఎమ్మెల్యే గాలి జనార్దన్ రెడ్డి, ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే సోమశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి బిజెపి నేత శ్రీరాములు పైన హత్య కేసులు పోలీసులు నమోదు చేశారు. తమ పైన కాల్పులు జరిపి, తన ఇంటి పైన రాళ్లు రువ్విన వారి పైన కాకుండా తమపైనే కేసులు నమోదు చేస్తారా? అంటూ గాలి జనార్దన్ రెడ్డి వర్గీయుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గవర్నర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బజారు భిక్షపతి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)జనవరి 2: తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆంగ్ల నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలకు ఆచరణాలకు నాంది పలకాలని రాష్ట్ర గవర్నర్ జిషు?దేవ్ వర్మ అన్నారు. గురువారం రోజున గవర్నర్ అధికారిక నివాసం లోక్ భవన్ లో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బజారు బిక్షపతి కొట్టా ముల ఆంజనేయులు గవర్నర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బజార్ బిక్షపతి మాట్లాడుతూ నూతన సంవత్సర రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## అరికేపూడి హయంలో ఆటకెక్కిన శిలాపలకాలు..

### మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.: చందానగర్ డివిజన్ జవహర్ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి 25 లక్షల నిధుల పేరిట 25 నెలల క్రితం అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే తో పాటు పెద్ద పెద్ద నాయకులు హాజరై కాలనీ వాసులచే టెంట్,మైకు,పూల దండలు, శాలువాలు ,కొబ్బరి కాయలతో శిలపలకాం ఏర్పాటు చేయటం జరిగినది.25 నెలలు గడుస్తున్నా చెప్పులు అరిగెల కాలనీ వాసులు ఎమ్మెల్యే చుట్టూ తిరిగిన పనులు ప్రారంభం కాలేదు.మళ్ళీ ప్రజలను మభ్యపెట్టడానికి మళ్ళీ కొత్త శిలాపలకలు పెడుతున్నారు.ఇలాంటి కోట్లాది రూపాయల పనులు కానీ శిలాపలకలు సైతం శిథిలావస్థలో ఉన్నాయి. ప్రజల ఓట్ల కోసం పనులు కానీ శిలాపలకల గురించి ప్రజలు ఆలోచించి వాస్తవాలు గ్రహించాలని కోరుతున్నాము. మోస పూరిత వాగ్దానంలతో శిలాపలకలు పెట్టీ పట్టించుకొని ప్రజా ప్రతినిధులకు బుద్ధి చెప్పాలని బొబ్బ నవతారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సలీం, చందర్ రావు, గౌస్, ప్రమోద్, అనంత రెడ్డి,సునీత,శభనా తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

## జిల్లా ఎస్పీ నితిక పంత్



ఆసిఫాబాద్ జనవరి 2, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని జిల్లా ఎస్పీ నికిత పంత్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎ.ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ చంద్రమండల్ కాగజ్నగర్ మండలం ఈస్ గాం, నజురుల్ నగర్ గ్రామానికి చెందిన ఆయనగత సంవత్సరం సెప్టెంబర్ నెలలో గుండెపోటుతో మరణించగా ఆయన సతీమణి కి కార్పస్ ఫండ్, వీడో ఫండ్ రూపాయలు 99,800 విలువచేసే చెక్కును శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామన మూర్తి, డి.పి.ఓ బి.సూపరిండెంట్ రవి , జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సన్నాహక సమావేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 02 నేటి శుభోదయ: 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి రెండవ తేదీ నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రైవేటు,ప్రభుత్వ,ఎయిడెడ్,అన్ని గురుకుల కళాశాలలలో ఈ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా కళాశాలలకు విడతల వారీగా ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఫిబ్రవరి 21వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు.ఆర్టీసీ అధికారులు విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు సమయానికి హాజరయ్యే విధంగా ఉదయం ఎనిమిదిన్నర వరకే సెంటర్లకు చేరే విధంగా బస్సులను నడపాలని విజ్ఞప్తి చేశారు.అలాగే విద్యుత్ అధికారులు కూడా పరీక్షలు జరిగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి కోరారు.ఈ సమావేశంలో సీనియర్ ప్రిన్సిపాల్ కాలిక్ పాషా,శ్రీనాథ్,రాజీయుద్దీన్ అస్లాం,విద్యుత్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం...దగా అని అర్థం

## ప్రజా పాలనపై ప్రజలకు అర్థం అవుతోంది

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/మహాముత్తారం, జనవరి-02 నేటి శుభోదయ: సమిష్టిగా సమన్వయంతో ముందుచూపుతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని మంథని మాజీఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మహాముత్తారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



మహాముత్తారం మండలంలో బీఆర్ఎస్ నాయకత్వం పటిష్టంగా ఉందని, గొప్పగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఇటీవల జరిగిన స్తానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, అధికారం ఏ మాత్రం పని చేయలేదని అర్థం అవుతుందన్నారు. డబ్బు అధికారం అక్కడక్కడ మాత్రమే పని చేసిందని, అనేక గ్రామాల్లో ప్రజలే విజయంసాధించారన్నారు. మనలో కొంత సమన్వయ లోపం ఉందని అంటున్నారని, కానీ కాంగ్రెస్సోళ్లు తెలివిగా పోతున్నారని, మనం అమాయకత్వంతో నమ్ముతున్నామని, జాగ్రత్త పడకపోవడమే మనకు శాపం అవుతుందన్నారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీఎన్నికల నేపధ్యంలో ప్రతి ఒక్కరు టీం వర్క్ చేసి మన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అయితే ప్రస్తుతం గెలిచిన సర్పంచ్‌లకు ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తారని, వారి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సర్పంచ్‌లకు ఏ పని కాదని, ప్రభుత్వం వద్ద నిధులు లేవని, కేంద్రంనుంచే నేరుగా వస్తాయన్నారు. ఇప్పటికే రెండేళ్లు గడిచిపోయిందని, మరో ఏడాది అటూ ఇటూ వెళ్లినా మరో రెండేళ్లు కష్టపడితే అటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా మోసమని, ఏదోపనిచేస్తామంటూ మభ్యపెట్టడం వారి నైజమన్నారు. గతంలో దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ఉన్న సమయంలో మంథని మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామ పరిధిలోని బైరన్‌గడ్డకు రోడ్డు వేయిస్తానని అక్కడి రాజయ్యతో ఫోన్ మాట్లాడాడని,కానీ ఇప్పటి వరకు రోడ్డు వేయించలేదన్నారు. ఓట్లు వస్తేనే ఏదో చెప్పి బయటపడాలని చూస్తారని, కానీ మహాముత్తారం మండల ప్రజలు మాత్రం చైతన్యంతో ఉన్నారని ఆయన అభినందించారు.

# 48డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ వాసి దండు నరసింహ మరియు 47 డివిజన్ బొక్కల గడ్డ ప్రాంత స్థిర నివాసితుడు మెటే రాములమ్మ మృతి చెందారు మృతి పట్ల దిగ్రారేతి వ్యక్తం చేసిన .. తోట



నేటి శుభోదయ ఖమ్మం సారధి నగర్ : 48 డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ వాసి దండు నరసింహ మరియు 47 డివిజన్ బొక్కల గడ్డ వాసి ప్రాంత స్థిర నివాసితుడు మెటే రాములమ్మ మ ృతి చెందారు. వారి మ ృతి వార్త తెలిసిన వెంటనే డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ గా మరియు జిల్లా బిఆర్ఎస్ నాయకులుగా తోట రామారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ



పోషణకు దిక్కును కోల్పోయామని ఆ భార్య, పిల్లలు రోదిస్తున్న విషాదకరమైన సంఘటన చూసి చలించి కన్నీటితో వారిని ఓదారుస్తూ ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపించి మా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని ఓదారుస్తూ ధైర్యాన్నిచ్చి మ ృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు



లర్పించి, పాడే కూడా మోసినారు తదనంతరం ఆ కుటుంబ సభ్యులకు మానవతా ద ృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం ఒక్కొక్క కుటుంబానికి10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో తోట రమేష్, వంగాల వెంకట్, చేతి క ృష?, బాబా, కిషన్ నాయక్, రావుల నరసింహారావు గుత్తి యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గబ్రు చౌహాన్ జన్మదిన వేడుకలు

## హాజరైన మాజీ జడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు

## సర్పంచ్ గబ్రు చౌహాన్ ను భారీ గజమాలతో సన్మానించిన అభిమానులు

## ఎంపిఎన్ రిసార్ట్ లో గిరిజనులతో కలిసి చిందులేసిన ట్రబుల్ షూటర్ శ్యాంసుందర్ రెడ్డి




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 02 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం చాకలిదానిగుట్ట తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ జన్మదిన వేడుకలు ఎంపిఎన్ రిసార్ట్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ట్రబుల్ షూటర్ మాజీ జెడ్పీటిసి



మామిడి శ్యాంసుందర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజాప్రతినిధులు హాజరై సర్పంచ్ గబ్రు చౌహాన్ ను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ నాయకత్వంలో తాండ మరింత అభివ ృద్ధి చెందాలని మీరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.సేవాగుణంలోనూ,యువతకు,తండా అభివ ృద్ధికి ఆదర్శంగా నిలుస్తారన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమ్ము క ృష?, గోవింద్ నాయక్,బాసు నాయక్,రవి నాయక్,విష? నాయక్,ఆనంద్ నాయక్,రాజు నాయక్,బాబు నాయక్,భాస్కర్ నాయక్,ఉప సర్పంచులు రవీందర్ చౌహాన్,జింకల బసవయ్య,గణేష్ నాయక్,హజు నాయక్,వార్డ్ సభ్యులు పి.బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్,నగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్, కిషన్ నాయక్ మహిళలు,తాండవాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్ లకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్, చైర్మెన్ ఫౌండర్ ఉదయ్ కిరణ్, టీం సభ్యులు..



నేటి శుభోదయ శేరిలింగంపల్లి : యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు - చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తన బ ృందంతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ ని, అలాగే కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ - టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఘనంగా, ఆత్మీయంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ ని బండి రమేష్ ని సంప్రదాయ శాలువాలతో సత్కరించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమం పర్యావరణ



సంరక్షణతో పాటు పార్టీ నాయకత్వానికి ఇచ్చిన గౌరవాన్ని ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో గోకినేపల్లి రమేష్, రత్నాచారి, ప్రసాద్, గురువులు, వాసు, గోపీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీరామ్ జన్మదిన వేడుకలు ..

## పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు టీం సభ్యులు..



శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** నేటి శుభోదయ ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ కి చెందిన తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో టీం సభ్యులు కలిసి హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు తన్నీరు శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో శ్రీ రామ్ ను సత్కరించారు.

# జగదీశ్వర్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. నూతన సంవత్సర సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ను మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె విజయ్ ముధిరాజ్, జి.వి.రెడ్డి తధితరులు కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా దుశ్యంతలను గెలిపించండి

## అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి



హైదరాబాద్,జనవరి 02: **(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న వనం దుశ్యంతలను గెలిపించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, అడ్వొకేట్ వనం దుశ్యంతల అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి మహిళా సంఘం నూతన సంవత్సర క్యాలండర్ను ఆయన ఆవిష్కరించారు. పద్మశాలి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల అభివ ృద్ధి, సంక్షేమానికి పద్మశాలి సంఘం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలపాలని వనం దుశ్యంతల పద్మశాలీలకు విజ్ఞప్తి చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన వందేమాతర గీతాన్ని కార్యక్రమంలో భక్తిశ్రద్దలతో అందరూ ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో గుండు ప్రభాకర్, కొక్కుల దేవేందర్, రాంచంద్రం, పుట్టపాండు రంగయ్య, అవ్వారి బాస్కర్, బాసాని పద్మ, విశ్వరేఖ, బండారి లక్ష్మీ, రూపా సదాశివ్, పోరండ్ల శారధ, క ృష? సంతోషి, కీర్తనబీ శోభ, అరుణ, స్రవంతి, వర?లీల, తిరుమల, మాధవి, సుజాత, అశ్వత, విమల, వాణి, గీత, వెంకట్, విద్య, సంతోషి, అనిత, పద్మ, నీరజ, విజయలక్ష్మీ, వీణా, సుకన శశికల, అరుణ, రేఖ, స్వరూపా, ప్రేమ, అమ ృతం కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ లో రాష్ట్రస్థాయికి శ్రీ భాషిత విద్యార్థులు ఎంపిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 02 నేటి శుభోదయ: ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు అయినా వి.రిశ్విత్,నాలుగవ తరగతి ఛాంపియన్ లో,బి.భూమేష్ చంద్ర ఐదవ తరగతి బెస్ట్ పెరార్మేర్ గా అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఈ ఘనత సాధించారు.బి.దీక్ష,ఎస్.కౌశిక్, నయాన్ష్, పి.వైషిత,డి.హన్సిక ల కు కన్సోలేషన్ బహుమతులు రావడం జరిగింది.సంఖ్యానైపుణ్యం, వేగం,ఖచ్చితత్వం వంటి అంశాలలో విద్యార్థులు చూపిన ప్రతిభకుగాను న్యాయనిరే?తలు ప్రశంసలు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ విద్యార్థులను అభినందించి,మాట్లాడుతూ అబాకస్ నేర్చుకోవడం జ్ఞాపకశక్తి,ఏకాగ్రత,ఆత్మవిశ్వాసం మెరుగుపడతాయి అని అన్నారు.రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయానికి సహకరించిన అబాకస్ ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు.భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లిలో ప్రజా అవగాహనా సదస్సు

## - ఘాటైన హెచ్చరికలు చేసిన సీఐ నరహరి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అవగాహనా సదస్సు గ్రామ ప్రజల్లో చట్టపరమైన చైతన్యాన్ని పెంచింది. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో చోటుచేసుకుంటున్న అసాంఘిక ఘటనలు, యువతలో పెరుగుతున్న దారి తప్పిన ప్రవర్తన, చిన్న విషయాలకే గొడవలు చెలరేగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేశంపేట సీఐ నరహరి మాట్లాడుతూ..శాంతి భద్రతలు కాపాడకపోతే అభివ ృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. తాగి గొడవలు చేయడం, రోడ్లపై అరాచక ప్రవర్తన, వర్గాల పేరుతో ఆధిపత్య ప్రదర్శనలు ఇకపై సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, చట్టం ముందు అందరూ సమానులేనని తెలిపారు.అలాగే ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ ద్వారా జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో పుకార్లు, రాజకీయ రెచ్చగొట్టే మాటలకు యువత బలికాకూడదని అన్నారు. పోలీసులు ప్రజల శత్రువులు కాదని, రక్షకులని పేర్కొంటూ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

# సహాయక చర్యలు చేపట్టాం : చింతనిప్పు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తన సొంత పంచాయితీ గణేశ్ పాడు వద్ద స్కూల్ బస్ ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాం అని స్మార్ట్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ చింతనిప్పు క ృష? చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకున్నామని చెప్పారు. మరోవైపు వెంటనే స్పందించి ఊర్లోని నాయకులని అప్రమత్తం చేసిన చింతనిప్పు క ృష? చైతన్య. వెంటనే సహాయక చర్యలు చేసిన గ్రామస్థులు.క్షతగాత్రులని హాస్పిటల్ కి తరలించేలా చర్యలు తీసుకొన్నారు. భగవంతుడి దయ వల్ల పెను ప్రమాదం నుండి బయట పడిన చిన్నారులు. భాదిత కుటుంబాలకి భరోసా అండగా ఉంటామని క ృష? చైతన్య హామీ ఇచ్చారు.

# నూతన సర్పంచులకు అవగాహన కార్యక్రమం



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలోని వివిధ గ్రామాల నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర రెడ్డి, ఎమ్మార్వో రాజేందర్ రెడ్డి, సీఐ నరహరి, ఎంపీవో క ృష?య్యతో పాటు పలువురు శాఖల అధికారులు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీల నిర్వహణ, అభివ ృద్ధి పనుల అమలు, ప్రభుత్వ పథకాల సమర్థ వినియోగం, ప్రజలతో సమన్వయం వంటి అంశాలపై సర్పంచులకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామాల అభివ ృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించారు. లింగం ధన గ్రామ సర్పంచ్ నాగిళ్ల వెంకట్ ను అధికారులు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందూరు కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగరేస్తామనే భయంతో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున దొంగ ఓట్ల కు కుట్రలు చేస్తున్నారు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 02 నేటి శుభోదయ: శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆధ్వర్యంలో బీజేపీ బ ృందం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఓటర్ లిస్ట్‌లో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాకు సంబంధం లేని వ్యక్తులను ఓటర్ లిస్ట్‌లో చేర్చడం గమనించామని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే చర్య అని అన్నారు. ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగరకుండా చూడాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఎన్ని జిమ్మికులు చేసినా, ఇందూరు కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ లిస్ట్ మొత్తం తప్పుల తడకగా




ఉందని, "ఈసీ నుంచి డౌన్‌లోడ్ చేశాను" అని కమిషనర్ చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఇతర జిల్లాల వ్యక్తులకు అర్బన్ ఎన్నికల ఓటర్ లిస్ట్‌తో ఏ విధమైన సంబంధం ఉందని ప్రశ్నించారు. వెంటనే ఈ తప్పులను సరిచేయాలని, లేకపోతే బీజేపీ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందని హెచ్చరించారు. ఈ నెల 5వ తేదీలోపు అన్ని డివిజన్లలో ఓటర్ లిస్ట్‌ను పూర్తిగా పరిశీలించి సరిచేయాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. కొన్ని స్పష్టమైన ఉదాహరణలను కమిషనర్ కి చూపించడం జరిగిందని, ఇదే పరిస్థితి కొనసాగితే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, పారదర్శకమైన, తప్పులేని ఓటర్ లిస్ట్ తయారు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్‌ను అకస్మాత్తుగా బదిలీ చేయడం పట్ల కూడా అనేక అనుమానాలు ఉన్నాయని, అంత అత్యవసరంగా బదిలీ చేయడం వెనుక ఉన్న రహస్యం ఏమిటని ప్రశ్నించారు. దొంగ ఓట్లను పూర్తిగా ఏరివేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ఈ విషయమై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుతో కమిషనర్‌కు ఫోన్‌లో మాట్లాడించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శులు పోతనకర్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, కార్యదర్శి దాంపల్లి జ్యోతి, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు ప్రమోద్, బద్దం కిషన్, ఇప్పకాయల కిషోర్, వినోద్ రెడ్డి, మల్లేష్ గుప్తా, బూరుగుల వినోద్, గడ్డం రాజు, తారక్ వేణు, అంబదాస్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ రెడ్డి, సంతోష్, అమందు విజయ్ కృష్ణ, చిరంజీవి, భాస్కర్, సందీప్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేశంపేటలో నూతన సర్పంచులకు దిశానిర్దేశం

## అభివ ృద్ధి, నిధుల వినియోగం, శాంతిభద్రతలపై అవగాహన



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామాభివ ృద్ధి, నిధుల వినియోగం, శాంతిభద్రతలు, రైతు-పేదల సమస్యల పరిష్కారాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో దిశా-నిర్దేశ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం ప్రాముఖ్యతను వివరించి, నూతన సర్పంచులు గ్రామాభివ ృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పని చేయాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధుల వినియోగంపై స్పష్టత ఇచ్చారు. ఎంపీవో కిష్టయ్య



మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచుల బాధ్యతలు అత్యంత కీలకమని, ప్రభుత్వం కేటాయించే నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాలను అన్ని రంగాల్లో అభివ ృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. అభివ ృద్ధి కార్యక్రమాల అమలులో అధికారుల సహకారం పూర్తిగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ సీఐ నరహరి మాట్లాడుతూ..గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. చిన్నచిన్న సమస్యలు పెద్దవిగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకుని పోలీస్ శాఖతో సమన్వయం పాటించాలని సూచించారు. గ్రామాల్లో ఐక్యత, సామరస్య వాతావరణం నెలకొల్పాలని కోరారు. తహసీల్దార్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేషన్ కార్డులు, భూ సమస్యలు, పేదలకు సంబంధించిన అంశాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత సర్పంచులదేనని తెలిపారు. రైతులు, పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారి శిరీష మాట్లాడుతూ..రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, ప్రభుత్వ పథకాలపై సర్పంచులు అవగాహన కల్పించి రైతుల అభివ ృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామాభివ ృద్ధి కార్యచరణ ప్రణాళిక, సంక్షేమ కార్యక్రమాల అమలు, రైతులు-పేదలకు సాయ సహకారాలు అందించే విధానాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, పోలీస్ సీఐ నరహరి, వ్యవసాయ అధికారి శిరీష, పశు వైద్య అధికారి నివేదిత, ఎన్ఆర్ఈజీఎస్, వైద్య, పంచాయితీ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండలంలోని 29 గ్రామపంచాయతీల సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, ఉప్పల వెంకటేష్ సౌజన్యంతో...

### కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



జనవరి 2 తలకొండపల్లి: నేటిశుభోదయ: తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఉప్పల వెంకటేష్ సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ తలకొండపల్లి మండల కేంద్రంలో క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుంది. మొదటి బహుమతి 50,000/- ,రెండవ బహుమతి 30,000/- మూడవ బహుమతి 20,000 /- ,టోర్నమెంట్ ప్రవేశ రుసుము లేదు, టోర్నమెంట్ ప్రారంభ తేది-07/01/2026, బుధవారం. ఉదయం:9:00గంటలకు. నిర్వహించడం జరుగుతుంది. మ్యాచ్ టైమికి 30 నిమిషాల ముందే గ్రౌండ్ లో రిపోర్ట్ చేయాలి. ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కలదు. అంపర్ దే తుది నిర?యం తుది నిర?యం. ల్వకుర్తి నియోజకవర్గంలోని క్రీడాకారులు మాత్రమే అర్హులు. ఎవరి కిట్టు వారిదే. ప్రతిమ్యాచ్ 8 ఓవర్లు. గెలుపొందిన టీం వారికి షీల్డ్ ల ప్రధానోత్సవం, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కలదు. రిజిస్ట్రేషన్ కు చివరి తేదీ:05/01/2026, సోమవారం మధ్యాహ్నం 2 గంటల వరకు. టోర్నమెంట్ ఆట స్థలం:తలకొండపల్లి మండల కేంద్రంలో జరుగుతుంది. టీం రిజిస్ట్రేషన్ కోసం:కల్వకుర్తి మండలం/మున్సిపాలిటీ/చారకొండ మండలం:9848683362.౦91 94401 84567, వెల్దండ మండలం౦91 9951 2 47392,91 99850 45096,ఆమనగల్ మండలం/ మున్సిపాలిటీ, 919705050438,919248455700, కడ్తాల్ మండలం: 91 94402 32989,91 96662 44063 తలకొండపల్లి మండలం:91 84988 23407,91 99481 56863 మాడుగుల మండలం, 919705040801 ఉప్పల ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్. ఉప్పల అనిల్. తెలియజేయడం జరిగింది.

## జనం మెచ్చిన జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

### మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగుల్ల అశోక్ యాదవ్ ఘనంగా జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు



చేవేళ్ల (నేటి శుభోదయ)జనవరి 02: జనం మెచ్చిన జన హ ృదయ నేత ప్రజా నాయకుడు మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగుల్ల అశోక్ యాదవ్ ఘనంగా జన్మదిన



వేడుకలు శుక్రవారం నాడు హిమాయత్ నగర్ వార్డు పరిధిలో ఘనంగా నిర్వహించారు ప్రజా నాయకుడు అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని ప్రజలలో ఉంటూ నిరంతరం శ్రేయస్సు కోసం పాటుపడుతూ అందరి దీవెనలు ఆశీస్సులు పొందుతున్న మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు అశోక్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలందరికీ సేవ చేసే గుణం భగవంతుడు ఆయనకి ఇవ్వాలని వివిధ రాజకీయ నాయకులు అన్నారు ఈ కార్యక్రమం తో అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, మాల రాజు, కంజర్ల ప్రవీణ్, అక్కన పూరం సదానందం గౌడ్, శ్రవణ్ గౌడ్, కంజర్ల రవి కుమార్, సుధాకర్ గౌడ్, కే రాంబాబు, కమ్మరి మహేష్, బి లింగం, జె.నవీన్, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 02 నేటి శుభోదయ: జిల్లా కేంద్రంలో గల సాయి అశ్విని హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్ గా చేస్తున్న ఓంకార్ అనే యువకుడు బాత్రూంలో ఆత్మహత్య చేసుకున్నాడు. కొన్ని సంవత్సరాలుగా ధర్మాబాద్ కు చెందిన ఓంకార్ ఇదే హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు, ఉదయం ఆసుపత్రి సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం అందజేశారు దీంతో పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారి ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. ఓంకార్ బంధువులు ఆసుపత్రి వద్దకు వచ్చి ఓంకార్ ఆత్మహత్య పై అనుమానాలు ఉన్నాయంటూ ఆందోళన చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.

## బస్సు ప్రమాదం పై విచారణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: శుక్రవారం సాయంత్రం సమయంలో పెనుబల్లి మండలం, మొద్దులగూడెం గ్రామంలోని వివేకానంద స్కూల్ బస్ గణేష్ పాడు గ్రామ సమీపంలోని కాల్వ వద్ద అదుపు తప్పి ప్రమాదశాత్తు బోల్తా పడిన ఘటనకు సంబంధించి సమాచారం తెలుసుకున్న కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, స్థానిక పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకుని సహాయక కార్యక్రమాలు నిర్వహించారు. గాయలైన విద్యార్థులను ఆసుపత్రి తరలించారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్లు వియం. బంజరా ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## నేడు చర్లలో సిపిఐ ప్రచారజాతా ప్రారంభం

### ఐదు రోజులపాటు జిల్లాలో జరగనున్న జాతా

### జాతాను ప్రారంభించనున్న సిపిఐ జాతీయ నేత డాక్టర్ కె నారాయణ





కొత్తగూడెం, నేటి శుభోదయ ::: సిపిఐ శత వసంతోత్సవాల ముగింపు బహిరంగ సభ ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీ నుంచి జిల్లాలో ప్రచార జాతా చేపట్టనున్నారు. 3న చర్లలో ప్రారంభం కానున్న జాతా దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో ప్రచారం నిర్వహించి మొదటిరోజు జాతా ముగుస్తుందని, అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, గుండాల, ఆళ్ళపల్లి, ఇల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, ములకలపల్లి, దుమ్ముగూడెం, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ, చుంచుపల్లి, కొత్తగూడెం టౌన్, జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల్లో ఐదురోజులపాటు జాతా జరుగనుంది. జాతాను చర్లలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రారంభించనున్నారు. సుజాతనగర్లో జాతా ముగింపు కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరుకానున్నారు. ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు, జిల్లా నుంచి లక్ష మందిని తరలించే లక్ష్యంతో పార్టీ కార్యాచరణ రూపొందించింది.

## ఖమ్మం జిల్లాలో బోల్తా పడిన స్కూల్ బస్సు




ఖమ్మం, నేటి శుభోదయ ::: 107 మంది విద్యార్థులతో వెళ్తున్న బస్సు బోల్తా పడింది . 20 మంది విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామ శివారులోని కాలువలో బోల్తాపడిన వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన శ్రీ వివేకానంద పాఠశాల స్కూల్ బస్సు. ప్రమాద సమయంలో బస్సులో 107 మంది విద్యార్థులు. తీవ్ర గాయాలపాలైన 20 మంది విద్యార్థులను ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు విద్యార్థుల ఆరోపణ, కాలువలో నీళ్లు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం. పరిమితికి మించి విద్యార్థులతో ప్రయాణిస్తుండడంతోనే అదుపు తప్పి కాలువలో పడి ఉంటుందని పోలీసుల అంచనా వేస్తున్నారు. ఈ ఘటన పై విచారణ నిర్వహిస్తున్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీ బస్సు బోల్తా

అశ్వాపురం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మండికుంట వద్ద ఇంజినీరింగ్ కాలేజీ బస్సు బోల్తా పడింది. పాల్వంచ కేఎల్ఆర్ కళాశాలకు చెందిన బస్సు ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడగా, భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 69 మంది విద్యార్థులు ఉన్నారు.

## పాతాళగంగ మెట్ల దారిలో చిరుత సంచారం



శ్రీశైలం, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా శ్రీశైలం పాతాళగంగ మెట్ల దారిలో సత్యనారాయణ శాస్త్రి ఇంటి ముందు భాగంలో అర్ధ రాత్రి 2 గంటల 30 నిమిషాల ప్రాంతంలో చిరుతపులి సంచరించడం జరిగింది. ఇది సీసీ కెమెరాలో రికార్డు అవ్వడంతో ఆయన వెంటనే చిరుత పులి సంచారాన్ని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లారు. ఈఓ శ్రీనివాసరావు, చైర్మన్ రమేష్ నాయుడు సమాచారం తెలిసిన వెంటనే ఆ ప్రాంతంలో ఉండే స్థానికులు, భక్తులను అప్రమత్తం చేశారు. ఈ మెట్ల మార్గం ద్వారానే భక్తులు తెల్లవారు జామున పాతాళ గంగలో స్నానాలు ఆచరించడానికి నిత్యం వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. పాతాళ గంగ, సమీపాన స్థానికులు నివాసం ఉండే ప్రాంతాల్లో మైకుల ద్వారా చిరుత పులి సంచారాన్ని తెలియజేస్తు అందరిని జాగ్రత్తగా ఉండాలని ఆలయ అధికారులు సూచనలు చేశారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు

### ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు



చేవేళ్ల (నేటి శుభోదయ) జనవరి 02: మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన పల్లగొల్ల యాదవ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొయినాబాద్ ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎండి అన్వర్ ఖాన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రిపోర్టర్ వానగారి వాసు, ఎంకేపల్లి మాజీ ఎంపీటీసీ డప్పు ఆనంద్, మాల రాజు, సదానందం గౌడ్, షేక్ హినాయత్ తదితరులు పాల్గొన్నారు

## జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, జనవరి 02 :- జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామ పరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కానారేన్స్‌లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర?ంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసుకునే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల లోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలిలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## రైతన్నకు రాజముద్ర భరోసా

### సతివాడలో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొండు శంకర్

గార, జనవరి 2: గత ప్రభుత్వ హయాంలో 22ఏ, నోషనల్ ఖాతాల పేరుతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటన్నింటినీ సరిదిద్ది, రీ-సర్వేలో జరిగిన పొరపాట్లను సవరించి రైతులకు వారి భూములపై సర్వహక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గార మండలం సతివాడ గ్రామపంచాయతీలో శనివారం ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సతివాడ పంచాయతీ పరిధిలో మొత్తం 599 పాస్ పుస్తకాలను సిద్ధం చేయగా, అందులో చిన్నచిన్న పొరపాట్లు లేని 316 పుస్తకాలను రైతులకు నేడు అందజేస్తున్నామని తెలిపారు. మిగిలిన పుస్తకాలను కూడా క్షుణంగా పరిశీలించి, తప్పులుంటే వెంటనే సవరించి రైతులకు అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైతులకు వారి భూమిపై పూర్తి హక్కు పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందని, ఈ రాజముద్ర పుస్తకాలతో రైతులకు భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా ఓనిగడ్డ ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని, దీనివల్ల శివారు భూములకు కూడా సకాలంలో నీరు అందుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని, రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార మండలం తహసీల్దార్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు, సతివాడ గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిలియన్ల బిడ్ వార్

## ఏఐ,క్లౌడ్‌పై ఆధిపత్యం కోసం ఐటీ దిగ్గజాల పోటీ
## కొత్త టెక్నాలజీ కంపెనీలే టార్గెట్‌గా షాపింగ్
## రూ. 38,700 కోట్ల పెట్టుబడులు



సాధారణంగా సాఫ్ట్‌వేర్ సర్వీసుల రంగ దిగ్గజాలు కార్యకలాపాల ద్వారా భారీగా నగదు ఆర్జిస్తుంటాయి. దీంతో వాటాదారులకు అత్యధికస్థాయిలో డివిడెండ్లు చెల్లిస్తుంటాయి. వీటితోపాటు కొన్ని సందరాలేలో సొంత ఈక్విటీ షేర్ల కొనుగోలు(బైబ్యాక్)కు సైతం తెరతీస్తుంటాయి. నికర లాభాలను వాటాదారులకు పంచే కంపెనీ విధానాలే దీనికికారణంకాగా.. నగదు నిల్వలను ఇతర కంపెనీల కొనుగోళ్లకూ వెచ్చిస్తుంటాయి. అయితే ఈ ఏడాది(2025-26) కొనుగోళ్లు, విలీనాల(ఎంఅండ్ఏ)కు ప్రాధాన్యత పెరిగింది. దీంతో టాప్-10 టెక్ దిగ్గజాలు ఉమ్మడిగా 4.3 బిలియన్ డాలర్లు(రూ. 38,700 కోట్లు) వెచ్చించాయి. ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), క్లౌడ్ టెక్నాలజీలలో అధిక కొనుగోళ్లకు ఈ ఏడాది తెరలేచింది. గతేడాది(2024-25) డివిడెండ్లకు టాప్-10 ఐటీ కంపెనీలు 10.8 బిలియన్ డాలర్లు(రూ. 96,557 కోట్లు) కేటాయించగా.. ఈక్విటీ బైబ్యాక్‌లకు 1.5 బిలియన్ డాలర్లు(రూ. 14,000 కోట్లు) వెచ్చించాయి. ఇక ఇతర సంస్థల కొనుగోళ్లకు రూ. 27,000 కోట్లు వినియోగించాయి.

### కారణాలున్నాయ్

ఈ ఏడాది కొత్త టెక్నాలజీలు, కంపెనీలపై ఐటీ దిగ్గజాలు బాగా దృష్టి పెట్టాయి. ఇందుకు ఐటీ రంగంలో ఆదాయ సంబంధ మందగమనంతోపాటు.. ఐటీ సేవలకు అతిపెద్ద మార్కెట్ యూఎస్ నుంచి హెచ్1బీ తదితర అనుకోని సవాళ్లు ఎదురుకావడం ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. దీంతో ఆదాయ వనరులను పెంచుకునేందుకు సరికొత్త టెక్నాలజీల అభివ ృద్ధి, నూతన ఆవిష్కరణలకు తెరతీస్తున్న ఇతర కంపెనీల కొనుగోళ్లు తదితరాలపై అధిక పెట్టుబడులను వెచ్చిస్తున్నట్లు తెలియజేశాయి. ప్రస్తుతం అన్ని రంగాలలోనూ ఏఐ, క్లౌడ్ వినియోగం పెరుగుతుండటంతో విభిన్న వర్టికల్స్, డొమైన్లలో వేగంగా విస్తరిస్తున్న కంపెనీలపై ఐటీ దిగ్గజాలు కన్నేస్తున్నట్లు పేర్కొన్నాయి.

### ప్రస్తుతం ఇదీ తీరు

ఆదాయం, ఆర్డర్‌బుక్‌ను పటిష్టపరచుకునే బాటలో ఐటీ దిగ్గజాలు టీసీఎస్, ఇన్ఫోసిస్ ఇతర కంపెనీలకు సొంతం చేసుకుంటున్నాయి. లిస్టయిన 2004 తదుపరి టీసీఎస్ డజను కంపెనీలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఈ బాటలో తాజాగా మిడ్‌క్యాప్ ఐటీ కంపెనీలు కోఫోర్జ్, హెక్సావేర్ టెక్నాలజీస్ మరో అడుగు ముందుకేశాయి. వెరసి నగదు ఆర్జనలో అధిక శాతాన్ని వాటాదారులకు పంచడంకంటే ఇతర కంపెనీల కొనుగోళ్లకే కేటాయిస్తున్నాయి. డివిడెండ్లు, ఈక్విటీ బైబ్యాక్‌లను మించుతూ కొత్త టెక్నాలజీ కంపెనీలపట్ల ఆసక్తి చూపుతున్నాయి.

### కొనుగోళ్ల జోరు

దేశీ ఐటీ కంపెనీల చరిత్రలోనే భారీ డీల్‌కు తెరతీస్తూ గత వారం మిడ్‌టైర్ కంపెనీ కోఫోర్జ్ 2.39 బిలియన్ డాలర్ల విలువైన కొనుగోలుని ప్రకటించింది. యూఎస్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఎన్‌కోరాను సొంతం చేసుకునేందుకు షేర్ల జారీ ద్వారా డీల్ కుదుర్చుకుంది. దీంతో ఈ ఏడాది ఇప్పటివరకూ కోఫోర్జ్ ఇతర కంపెనీల కొనుగోళ్లపై రూ. 21,450 కోట్లు వెచ్చించింది. ఇదే కాలంలో వాటాదారులకు కేవలం రూ. 260 కోట్లు డివిడెండ్‌గా చెల్లించింది. మరో మధ్యస్థాయి ఐటీ కంపెనీ హెక్సావేర్(జనవరి-డిసెంబర్ ఆర్థిక సంవత్సరం) సైతం ఇతర సంస్థలను సొంతం చేసుకునేందుకు రూ. 1,614 కోట్లు వెచ్చించింది. సెప్టెంబర్ చివరివరకూ వాటాదారులకు డివిడెండ్ రూపేణా రూ. 349 కోట్లు కేటాయించింది. ఇక దిగ్గజాలు ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో ఉమ్మడిగా 7 కంపెనీల కొనుగోళ్లకు 1.03 బిలియన్ డాలర్లు వినియోగించాయి. వీటిలో డేటా అనలిటిక్స్, డిజైన్ ఇంజినీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రస్తావించదగ్గ అంశం!

# అసలు యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి..? వీటి వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయి..?

సాధారణంగా మనం పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటూ ఉంటాం. చక్కని ఆహారం మన ఆరోగ్యానికి ఎంతో అవసరమనే విషయం మనందరికీ తెలిసిందే. మన శరీరానికి అవసరమయ్యే వాటిల్లో యాంటీఆక్సిడెంట్లు కూడా ఒకటి . యాంటీఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్ తో పోరాడే అణువులు. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ ను తటస్థీకరిస్తాయి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మనల్ని దీరకాలిక అనారోగ్య సమస్యల బారిన పడకుండా కాపాడతాయి. మన మొత్తం శరీర ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. అనేక మొక్క ఆధారిత ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, సెలినీయం, ఫ్లేవనాయిడ్స్, ఫ్లేవోన్లు, ఫైటో కెమికల్స్ అన్నీ కూడా సాధారణ యాంటీ ఆక్సిడెంట్లల్లో ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లను తీసుకోవడం వల్ల మన శరీరానికి అనేక విధాలుగా మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ప్రయోజనాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.

### చర్మ ఆరోగ్యానికి..

వ ృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల యూవీ కిరణాల నుండి, కాలుష్యం నుండి కూడా చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. మొత్తం చర్మ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీరకాలిక అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడుతుంది.

చెడు కొలెస్ట్రాల్ వల్ల కలిగే ఆక్సీకరణను, రక్తపోటును తగ్గించడంలో కూడా యాంటీ ఆక్సిడెంట్లు మనకు దోహదపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు చక్కని గుండె ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి.

### జ్ఞాపకశక్తికి..

యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల వయసు పైబడడం వల్ల వచ్చే అభిజ్ఞా క్షీణత తగ్గుతుంది. అల్జీమర్స్ వంటి సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. విటమిన్ సి, ఇ వంటి ఆహారాలను, యాంటీ ఆక్సిడెంట్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. శరీరానికి ఇన్ఫెక్షన్ లకు వ్యతిరేకంగా పోరాడే శక్తి పెరుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు పైబడడం వల్ల వచ్చేకంటి సమస్యలు రాకుండా ఉంటాయి.




### బరువు తగ్గేందుకు..

కూరగాయలు, పండ్లు ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ తో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అలాగే వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. ఇలా అనేక విధాలుగా యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరానికి మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. బెర్రీస్, కాఫీ, గ్రీన్ టీ, డార్క్ చాక్లెట్, బెల్ పెప్పర్ వంటి వాటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. అలాగే నారింజ, బొప్పాయి, దానిమ్మ, వివిధ రకాల ఆకుకూరలు కూడా యాంటీ ఆక్సిడెంట్లను ఎక్కువగా కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది.

# వీటిని తిందాం.. బలంగా ఉందాం



చలికాలం వచ్చిందంటే చాలు.. వాతావరణంలో మార్పుల వల్ల మన రోగనిరోధక శక్తి నెమ్మదిస్తుంది. దీనివల్ల అలర్జీలు, చర్మం పొడిబారడం, గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలోనే శరీరంలోని అవయవాలను ద ృఢంగా ఉంచుకోవడం అత్యంత అవసరం. అందుకోసం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన 5 రకాల ఆహారాల గురించి తెలుసుకుందాం.

**ఆవ ఆకు కూర:** ఉత్తర భారతదేశంలో 'సర్సో'గా పిలిచే ఆవాకు కూరలో పుషలమైన పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, సి, కె ఉండటమే కాకుండా పీచు పదార్థం అధిక స్థాయిలో ఉండి జీర?క్రియను మెరుగుపరచడంతో పాటు మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. వారంలో ఐదుసార్లయినా దీన్ని భోజనంలో భాగం చేసుకుంటే మంచిది.

**పచ్చి పసుపు:** పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. శరీరంలో మంటను తగ్గించడానికి అదుతేమైన ఔషధం కూడా. ప్రతిరోజు ఉదయాన్నే గ్లాస్ నీటిలో చిటికెడు పసుపును కలుపుకొని తాగండి.

**ఖర్జూరం:** శరీరానికి తక్షణ శక్తిని, వెచ్చదనాన్ని అందించడంలో ఖర్జూరం సాటిలేనిది. ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గిస్తుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు అలసటను దూరం చేసి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. నీరసంగా ఉన్నప్పుడు వీటిని స్నాక్స్‌లా తినడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందుతారు.

**ఉసిరి:** విటమిన్ సి నిధిగా పిలిచే ఉసిరి చలికాలంలో వచ్చే జలుబు, ఇనెాక్షన్ల నుంచి కాపాడుతుంది. దాన్ని కోసిన తర్వాత కూడా అందులోని పోషకాలు త్వరగా నశించకపోవడం ఉసిరిలోని గొప్ప లక్షణం. అందుకే దీన్ని ఏ రూపంలో తీసుకున్నా పూర్తి ప్రయోజనం అందుతుంది.

**నువ్వులు:** చూసేందుకు చిన్నవిగా కనిపించినా నువ్వుల్లో అపారమైన ఆరోగ్య శక్తి దాగి ఉంటుంది. ఇవి శరీరంలో వేడిని పుట్టించే గుణాన్ని కలిగి ఉంటాయి. అన్ని రకాల గింజల కంటే నువ్వులలోనే క్యాల్షియం అత్యధికం ఉండటం మూలంగా ఎముకల బలానికి, కీళ్ల ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది. లడ్డూలు, చికీల రూపంలో వీటిని తీసుకోవడం ఉత్తమం.

# ఐదడుగుల అరటి!

- పొట్టి అరటి రకం 'కావేరి వామన్' చెట్టు ఎత్తు 4.9 నుంచి 5.25 అడుగులే
- గాలులకు విరగదు, ఒరగదు.. ఊతాల ఖర్చూ ఉండదు
- ఒకటిన్నర నెలల ముందే గెల కోతకొస్తుంది.. అధిక దిగుబడినిస్తుంది..
- దేశంలోనే తొట్టతొలి ఉత్పరివర్తన వికిరణ పద్ధతిలో జీ9 ఆధారంగా అభివ ృద్ధి చేసిన పండ్ల వంగడం
- భాభా అణు పరిశోధనా కేంద్రం, జాతీయ అరటి పరిశోధనా సంస్థ సంయుక్త ఆవిష్కరణ
- పొలాల్లో అధిక సాంద్రత సాగుకు అనుకూలం.. ఇళ్ల దగ్గర టెర్రస్ గార్డెన్లలో

తుపాను గాలులకు అరటి చెట్లు విరిగి పడిపోవటం అనేది రైతును ఆర్థికంగా తీవ్రంగా నష్టపరిచే పరిస్థితి. ఈ నష్టాల నుంచి రైతులను ఆదుకునేందుకు ఉపయోగపడే పొట్టి రకం అరటి 'కావేరి వామన్' అందుబాటులోకి వచ్చింది. ముంబైలోని భాభా అణు పరిశోధనా కేంద్రం (బార్క్), తిరుచ్చిలోని జాతీయ అరటి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్ - ఎస్‌ఆర్‌సీబీ) సంయుక్తంగా ఈ సరికొత్త అరటి రకాన్ని రూపొందించాయి. విస్తారంగా సాగులో ఉన్న గ్రాండ్ నైన్ (జీ9) అరటి చెట్టు ఎత్తు 6-8 అడుగులు. దీని పంట కాలం 11-12 నెలలు. అయితే, గాలులకు ఇది ఒరిగిపోతుంది లేదా విరిగిపోతుంది. ఎత్తుగా పెరుగుతుంది కాబట్టి దీనికి ఊత కర్రలను సైతం రైతులు అమర్చుకోవాల్సి ఉంటుంది. అయితే, జీ9 అరటితోనే ఉత్పరివర్తన వికిరణ పద్ధతిలో పొట్టి అరటి 'కావేరి వామన్' రకాన్ని రూపొందించటం విశేషం. ఈ చెట్టు ఎత్తు 4.9 అడుగుల నుంచి 5.25 అడుగులు (150 నుంచి 160 సెం.మీ.. (59-63 అంగుళాల) పెరుగుతుంది. గెల స్థూపాకారంలో ఉంటుంది. మధ్యస్థ ఎత్తు ఉండే గెలలో 8-10 పండ్ల హస్తాలు ఉంటాయి. గెల బరువు 18 నుంచి 25 కిలోల వరకు ఉంటుంది. రైతులు పొలాల్లో అధిక సాంద్రత పద్ధతిలో వాణిజ్య స్థాయిలో సాగు చెయ్యటానికే కాకుండా.. ఇంటిపంటలకు, టెర్రస్ గార్డెనింగ్ చేసే వారికి కూడా సౌలభ్యకరంగా ఉంటుంది. రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, దేశ ఆహార/ పౌష్టికాహార భద్రతకు దోహదపడేందుకు ట్రోంబే బనానా మ్యూటెంట్-9 (టీబీఎం-9) పొట్టి అరటి రకాన్ని అభివ ృద్ధి చేశామని బార్క్ తెలిపింది. టీబీఎం-9నే ఇటీవల భారత ప్రభుత్వం 'కావేరి వామన్' పేరుతో నోటిఫై చేసింది. కావేరి వామన్ దేశంలోని మొట్టమొదటి మ్యూటెంట్ అరటి రకం మాత్రమే కాదు, బార్క్ అభివ ృద్ధి చేసి విడుదల చేసిన మొదటి పండ్ల జాతి కూడా కావటం విశేషం. కావేరి వామన్‌తో బార్క్ విడుదల చేసిన మెరుగైన పంట రకాల సంఖ్య 72కు చేరుకుంది. అయోనైజింగ్ రేడియేషన్ ద్వారా దేశంలో ఉద్యాన పంటల అభివ ృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే కృషిలో కావేరి వామన్ విడుదల ఒక ప్రధాన అడుగు అని అణుశక్తి విభాగం కార్యదర్శి, అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ అజిత్ కుమార్ మొహంతి ప్రశంసించారు. బార్క్ డైరెక్టర్ వివేక్ భాసిన్ మాట్లాడుతూ, స్థిరమైన వ్యవసాయానికి కీలకమైన కొత్త పంట రకాలను అభివ ృద్ధి చేయడంలో గామా కిరణాల ప్రేరేపిత మ్యూటాజెనిసిస్ కీలక పాత్రను పోషించిందన్నారు. గ్రాండ్ నైన్ అరటిని పండించే రైతులకు కావేరి వామన్ విడుదల ఒక వరం వంటిదన్నారు. బార్క్ రూపొందించిన ఈ కొత్త రకంపై తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ బనానా అనేక సంవత్సరాల పాటు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించింది. కఠినమైన క్షేత్రస్థాయి పరీక్షల తర్వాత మాత ృరకం అయిన జీ9 రకం కంటే కావేరి వామన్ అనేక మేలైన ఫలితాలనిచ్చిందని శాస్త్రవేత్తలు తెలిపారు. పొడవుగా పెరిగే జీ9 రకం అరటి మొక్కలతో గాలుల తీవ్రత ఉండే ప్రాంతాల్లో రైతులు పెద్ద నష్టాలపాలవుతున్నారు. ఒరిగిపోకుండా, విరిగిపోకుండా చెట్లను కాపాడుకోవటానికి వెదురు లేదా సర్వి బాదులను ఆసరాగా పెడుతూ ఉంటారు. ఇది చాలా ఖర్చుతో కూడిన పని. గాలులకు తట్టుకొని నిలబడే శక్తిగల కావేరి వామన్ కొత్త రకం పొట్టి వంగడంతో ఈ సమస్య తీరిపోతుంది. కావేరి వామన్ చెట్ల గెలలు ఒకటిన్నర నెలల ముందే కోతకు వస్తాయి. దీని అరటి పండు గ్రాండ్ నైన్ రకం అరటి పండ్ల మాదిరిగానే రుచిగా, నాణ్యంగా ఉంటాయి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620